


epaper. aksharakalam. com

# అక్షరకలం

aksharakalam@gmail.com

తెలుగు దినపత్రిక

TELANGANA RISING
CURE - PURE - RARE

సంపుటి : 19 సంచిక : 84 | 09-06-2026 మంగళవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 8 వెల : రూ.1.00



## హోర్ముజ్ జలసంధి మూసివేత

**సంక్షోభం కొనసాగితే ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం**

**దేశంలో 30 నుంచి 60 రోజులకు సరిపడా ఇంధన నిల్వలు**

**కేంద్ర పెట్రోలియం, సహజవాయువుల శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురీ**

హోర్ముజ్ జలసంధి మూసి ఉంచినప్పటికీ దేశంలో ఇంధన నిల్వలకు ఢోకా లేదని కేంద్ర పెట్రోలియం, సహజవాయువుల శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురీ తెలిపారు. 30 నుంచి 60 రోజుల వరకూ సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయని కేంద్రమంత్రి తెలిపారు. అయితే పశ్చిమాసియాలో యుద్ధ సంక్షోభం సుదీర్ఘకాలం కొనసాగితే ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడుతుందని హెచ్చరించారు.

2




2 లో..

# మోడీ పాలనతో చిక్కుల్లో దేశం

**సర్ ప్రక్రియతో లక్షలాది మంది ఓట్లు గల్లంతు**

**రాజకీయ వేధింపులకు దర్యాప్తు సంస్థల దుర్వినియోగం**

**ఇండియాకూటమి భేటీలో కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే**

ప్రధాని నరేంద్ర మోదీ పాలనతో భారతదేశం సమస్యల్లో పడిందని అఖిల భారత కాంగ్రెస్ కమిటీ చీఫ్ మల్లికార్జున ఖర్గే అన్నారు. మోదీ హయాంలో రాజ్యాంగంపై నిరంతరం దాడులు జరుగుతున్నాయని.. బీజేపీయేతర రాష్ట్రాలపై కేంద్రం వివక్ష చూపుతోందని మండిపడ్డారు. కేంద్ర దర్యాప్తు సంస్థలను రాజకీయ వేధింపులకు వాడుకుంటున్నారని ఆరోపించారు. సోమవారం ఢిల్లీలోని కాన్స్టిట్యూషన్ క్లబ్‌లో ఇండియా బ్లాక్ కూటమి పార్టీల నేతలు సమావేశమయ్యారు. మోదీ ప్రభుత్వంలో దేశం ఎదుర్కొంటున్న రాజకీయ, ఆర్థిక, సామాజిక, విదేశాంగ విధాన సవాళ్లపై చర్చించారు. ఈ సందర్భంగా కూటమి పార్టీలను ఉద్దేశించి ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే ప్రసంగించారు.





2

## బొగ్గు దిగుమతులను తగ్గించే యత్నం

**బొగ్గు ఉత్పత్తిలో స్వయం సమృద్ధి దిశగా భారత్**

**మైనింగ్, కోల్ రంగాల్లో విప్లవాత్మక మార్పులు**

**ప్రస్తుతం 189 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు**

**గత 12 ఏళ్లుగా ప్రధాని మోడీ నిరంతర కృషితో పురోగతి**

**కోల్ రంగంలో సంస్కరణలతో ఐదులక్షల మందికి ఉపాధి**

**క్రిటికల్ మినరల్స్ కోసం అర్జెంటీనాతో ఒప్పందం**

**కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి**



## పెళ్లికి ముందే శారీరక సంబంధాలు

2

**ఇది మోసపూరితమని చెప్పలేం**

**పరస్పర అంగీకారంతోనే జరిగినట్లు గుర్తించాల్సిందే**

**సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు**

పెళ్లికి ముందు శారీరక సంబంధాలపై సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. పెళ్లికి ముందు పరస్పర అంగీకారంతో ఏర్పడిన శారీరక సంబంధాల ఆధారంగా ఒక వ్యక్తి వ్యక్తిత్వం లేదా నడవడికను ప్రశ్నించలేమని అత్యున్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. (



2

## స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు

గత వారమంతా తగ్గిన బంగారం ధరలు అదే ట్రెండ్‌ను కొనసాగిస్తున్నాయి. ఈ వారం మొదటి రోజునే మళ్లీ ధరల్లో కోత పడింది. భారత్‌లో మేలిమి బంగారం ధర సగటున రూ.1000 మేర తగ్గింది.



2

**నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో చేపమందు పంపిణీ**

## ఏర్పాట్లను పరిశీలించిన సిపి సజ్జనార్




## నీట్ రీ ఎగ్జామ్‌కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

మే 3న జరిగిన నీట్ పరీక్షలో పేపర్ లీకేజీ వివాదం దేశవ్యాప్తంగా పెను సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే.

2

## వెటర్నరీ ఆస్పత్రిని ప్రారంభించిన మంత్రి తుమ్మల

**ఖమ్మం, అక్షరకలం ప్రతినిధి**

జిల్లాలోని వి. వెంకటాయపాలెంలో వెటర్నరీ ఆసుపత్రిని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... వెంకటాయపాలెం గ్రామానికి జిల్లాలో ఓ చరిత్ర ఉందన్నారు. ఎన్టీరామారావుతో ఈ గ్రామానికి వచ్చి ఇక్కడే భోజనం చేసినట్లు ఆనాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఇక్కడ భూగర్భ జలాలు లేకపోతే లిఫ్ట్ పెట్టమని అడిగితే, ఎన్టీ రామారావు ప్రభుత్వంలో లిఫ్ట్ ఏర్పాటు చేశామని తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం పెట్టాలని ప్రతిపాదన వచ్చినప్పుడు ఒక్కొక్కరూ ఒక్కోచోట పెట్టాలని కోరితే... వి.వెంకటాయపాలెంలో పెట్టినట్లు చెప్పారు. ప్రతి పని పదికాలాల పాటు ఉండేలా చేయించాలని మంత్రి అన్నారు. వెంకటాయపాలెం గ్రామాన్ని తన శక్తి మేరకు అభివృద్ధి చేస్తానని స్పష్టం చేశారు. 'మనకు పని చేసే మంచి ఆర్డీవో వచ్చారు.. ఆయనతో భూమి సర్వే చేయించుకోండి' అని అన్నారు.





2

## ఆశాజనకంగా నైరుతి విస్తరణ

నైరుతి రుతుపవనాలు ఆశాజనకంగా ముందుకు విస్తరిస్తున్నాయి. దీనిప్రభావంతో చాలా ప్రాంతాల్లో పగటి ఉష్ణోగ్రతలు పడిపోయాయి. రెండు, మూడు రోజుల్లో తెలంగాణ లోకి రుతుపవనాలు ప్రవేశిస్తాయని అధికారులు తెలిపారు. వచ్చే నాలుగు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఓ మోస్తరు భారీ వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపింది.

# పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు

## ఇరాన్‌ను వీడాలని భారత్ అడ్వైజరీ

న్యూఢిల్లీ,

ఇరాన్–ఇజ్రాయెల్ మధ్య మరోసారి తీవ్రస్థాయిలో దాడులు జరుగుతున్నాయి. దీంతో పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలో టెహ్రాన్‌లోని భారత ఎంబసీ అడ్వైజరీ జారీ చేసింది. తక్షణమే ఇరాన్‌ను వీడాలని అక్కడి భారత పౌరులకు సూచించింది. పశ్చిమాసియాలో నెలకొన్న తాజా పరిణామాల దృష్ట్యా ప్రస్తుతానికి భారత పౌరులు ఇరాన్‌కు ప్రయాణాలను మానుకోవాలని సూచిస్తున్నాం. ఇక, ఇరాన్‌లో ఉన్న భారత పౌరులు అందుబాటులో ఉన్న రవాణా మార్గాల్లో వెంటనే ఆ దేశాన్ని వీడాలని హెచ్చరిస్తున్నాం అని ఎంబసీ తమ అడ్వైజరీలో వెల్లడించింది. ఫిబ్రవరి 28న పశ్చిమాసియాలో ఘర్షణలు మొదలైన నాటినుంచి భారత్ పలుమార్లు ఇలాంటి ప్రయాణ సూచనలు జారీ చేసింది. యుద్ధం ప్రారంభమైన తర్వాత దాదాపు 1600 మందికి పైగా భారత పౌరులను ఇరాన్ నుంచి తరలించింది. ఇక, ఈ ఉద్రిక్తతల నేపథ్యంలో ఇటీవల పశ్చిమాసియా దేశాల నుంచి దాదాపు 6 లక్షల మంది భారత పౌరులు స్వదేశానికి తిరిగొచ్చినట్లు విదేశాంగశాఖ వెల్లడించింది. ఇదిలాఉండగా.. ఆదివారం అర్ధరాత్రి నుంచి ఇరాన్–ఇజ్రాయెల్ మధ్య ఘర్షణలు మళ్లీ తీవ్రస్థాయికి చేరుకున్నాయి. లెబనాన్‌పై ఇజ్రాయెల్ జరిపిన దాడికి ప్రతీకారంగా ఇరాన్ దాడులు మొదలుపెట్టింది. దీంతో ఇజ్రాయెల్ దీటుగా ప్రతిస్పందించింది. టెహ్రాన్‌కు చెందిన మషహర్ పెట్రోకెమికల్ ఎ÷–లాంట్‌పై దాడి చేసింది. ఈ విషయాన్ని ఇజ్రాయెల్ మిలిటరీ వెల్లడించింది. ఈ ఘటనలో ప్లాంట్ తీవ్రంగా ధ్వంసమైనట్లు తెలుస్తోంది. నైరుతి ఇరాన్‌లో పెట్రో కెమికల్స్ ఎగుమతుల్లో మషహర్ కాంప్లెక్స్ అత్యంత కీలకమైనది.

# మోడీ పాలనతో చిక్కుల్లో దేశం

## హోర్ముజ్ జలసంధి మూసివేత

### సంక్షోభంకొనసాగితే ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం

### దేశంలో 30 నుంచి 60 రోజులకు సరిపడా ఇంధన నిల్వలు

### కేంద్ర పెట్రోలియం, సహజవాయువుల శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురీ

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

హోర్ముజ్ జలసంధి మూసి ఉంచినప్పటికీ దేశంలో ఇంధన నిల్వలకు ఢోకా లేదని కేంద్ర పెట్రోలియం, సహజవాయువుల శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురీ తెలిపారు. 30 నుంచి 60 రోజుల వరకూ సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయని కేంద్రమంత్రి తెలిపారు. అయితే పశ్చిమాసియాలో యుద్ధ సంక్షోభం సుదీర్ఘకాలం కొనసాగితే ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడుతుందని హెచ్చరించారు. సోమవారంనాడిక్కడ జరిగిన ఒక కార్యక్రమంలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ... 'మరో 30 రోజులు హోర్ముజ్ జలసంధి మూతపడే ఉంటే ఏం జరుగుతుంది? దేశీయంగా మనకు తగినన్ని నిల్వలు ఉన్నాయి. 60-60-60 అని చెప్పగలను. అంటే 60 రోజులకు సరిపడా క్రూడాయిల్, నేచురల్ గ్యాస్, ఎల్‌పీజీ నిల్వలు ఉన్నాయి' అని హర్దీప్ సింగ్ పురీ చెప్పారు. స్వల్పకాలిక అంతరాయాలను భాగస్వామ్య దేశాల సపోర్ట్‌తో అధిగమించేందుకు అవసరమైన వ్యూహాత్మక ప్రణాళికలు తమ వద్ద ఉన్నాయని అన్నారు. పశ్చిమాసియాలో పరిస్థితి రెండు మూడు రకాలుగా ఉండొచ్చని, ఘర్షణలు విస్తరిస్తే అది అసాధారణ పరిస్థితి అవుతుందని, అది బాధాకరమని అన్నారు. ఒకవేళ హోర్ముజ్ జలసంధిని మూసి ఉంచిన పక్షంలో ప్రత్యామ్నాయ మార్గాల కోసం ఇప్పటికే చర్యలు ప్రారంభించామని చెప్పారు. యూఏఈ వంటి మంచి మిత్రులు మనకున్నారని, ఎల్పీజీ కార్గోలను నేరుగా మనకు పంపగలమని యూఏఈ నుంచి ప్రతిపాదన ఉందని, పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కోగలమని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. ప్రస్తుతానికి దేశీయంగా స్ట్రాటజిక్ పెట్రోలియం సహా 30 నుంచి 60 రోజులకు సరిపడా అన్నిరకాల నిల్వలు ఉన్నాయని చెప్పారు. ఇవి 76 నుంచి 80 రోజులకు కూడా సరిపోవచ్చన్నారు.

## పెళ్లికి ముందే శారీరక సంబంధాలు

### ఇది మోసపూరితమని చెప్పలేం

### పరస్పర అంగీకారంతోనే జరగినట్లు గుర్తించాల్సిందే

### సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ అక్షరకలం ప్రతినిధి**

పెళ్లికి ముందు శారీరక సంబంధాలపై సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. పెళ్లికి ముందు పరస్పర అంగీకారంతో ఏర్పడిన శారీరక సంబంధాల ఆధారంగా ఒక వ్యక్తి వ్యక్తిత్వం లేదా నడవడికను ప్రశ్నించలేమని అత్యున్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. ప్రేమ సంబంధాలు అన్నీ వివాహానికి దారితీయవని తెలిపింది. ఇద్దరి మధ్య పరస్పర అంగీకారంతో ఏర్పడిన ప్రేమ బంధం తర్వాత వివాహంగా మారకపోయినా, దానిని మోసం లేదా నేరంగా పరిగణించలేమని స్పష్టం చేసింది. అలాగే, ప్రేమలో ఉన్న సమయంలో వివాహం చేసుకుంటామని భావించి శారీరక సంబంధం ఏర్పడినప్పటికీ, తర్వాత వివిధ కారణాల వల్ల పెళ్లి జరగకపోతే ప్రతి సందర్భంలోనూ అది మోసం చేసినట్లుగా భావించరాదని సుప్రీంకోర్టు పేర్కొంది. ఇద్దరి మధ్య సంబంధం ఏర్పడిన సమయంలో వివాహం చేసుకునే నిజమైన ఉద్దేశం ఉందా?, లేదా? అనే అంశాన్ని ఆయా కేసుల వారీగా పరిశీలించాల్సి ఉంటుందని న్యాయస్థానం సూచించింది. ఇద్దరి పరస్పర సమ్మతితో ఏర్పడిన సంబంధాలు, మోసపూరితంగా వివాహ వాగ్దానం చేసి ఏర్పడిన సంబంధాల మధ్య స్పష్టమైన తేడాను గుర్తించాల్సిన అవసరం ఉందని న్యాయస్థానం తెలిపింది. కేవలం సంబంధం వివాహానికి దారితీయలేదనే కారణంతో ఒకరిపై మరొకరు మోసపూరిత ఆరోపణలు చేయడం సరైన విధానం కాదని కోర్టు అభిప్రాయపడింది. ఈ తీర్పు వ్యక్తిగత స్వేచ్ఛ, పరస్పర అంగీకారం, ఆధునిక సామాజిక సంబంధాలపై న్యాయవ్యవస్థ దృక్పథాన్ని ప్రతిబింబిస్తోందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## నీట్ రీ ఎగ్జామ్‌కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

### పేపర్ తయారీ నుంచి, ప్రింటింగ్ వరకు సీక్రసీ

### పేపర్ తయారీదారులంతా రహస్య ప్రదేశానికి తరలింపు

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

మే 3న జరిగిన నీట్ పరీక్షలో పేపర్ లీకేజీ వివాదం దేశవ్యాప్తంగా పెను సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో జూన్ 21న దేశవ్యాప్తంగా నిర్వహించబోయే రీ టెస్ట్‌ను అత్యంత పారదర్శకంగా, లీకులకు ఏమాత్రం తావులేకుండా నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ మునుపెన్నడూ లేని విధంగా ఒక అసాధారణ భద్రతా వ్యూహాన్ని సిద్ధం చేశాయి. ఈసారి క్వశ్చన్ పేపర్లు లీక్ అవ్వకుండా ఉండేందుకు ఏకంగా భారత వైమానిక దళం సహాయం తీసుకోనున్నారు. ఈ మేరకు రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్, విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, సమాచార శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా మధ్య జరిగిన ఒక ఉన్నత స్థాయి సమావేశంలో ఈ వ్యూహంపై సుదీర్ఘంగా చర్చించారు. గతంలో క్వశ్చన్ పేపర్లను ప్రింటింగ్ ప్రెస్ నుంచి పరీక్ష కేంద్రాలకు తరలించే రవాణా సమయంలోనే లీకేజీ ముఠాలు చేతివాటం ప్రదర్శించినట్లు దర్యాప్తులో తేలింది. ఈ లోపాన్ని సరిదిద్దడానికి.. ప్రధానమంత్రి కార్యాలయం పర్యవేక్షణలో సరికొత్త చర్యలు చేపడుతున్నారు. దీని ప్రకారం.. క్వశ్చన్ పేపర్లను అత్యంత సురక్షితమైన ఎయిర్‌ఫోర్స్ విమానాలు, హెలికాప్టర్ల ద్వారా దేశంలోని వివిధ ప్రాంతాలకు తరలిస్తారు. దీనివల్ల రవాణాలో జరిగే ఆలస్యం తగ్గడమే కాకుండా.. అనధికారిక వ్యక్తులు క్వశ్చన్ పేపర్లను తాకే అవకాశం కూడా ఉండదు. ఈసారి భద్రతను ఏ స్థాయిలో పటిష్టం చేశారంటే.. క్వశ్చన్ పేపర్లను తయారు చేసే నిపుణులు, మోడరేటర్లు, అనువాదకులను పరీక్ష జరిగే జూన్ 21వ తేదీ వరకూ ఒక రహస్య ప్రాంతంలో పూర్తిగా నిర్బంధంలో ఉంచారు. బయటి ప్రపంచంతో వారికి ఎలాంటి సంబంధాలు లేకుండా కఠిన నిఘా ఏర్పాటు చేశారు. క్వశ్చన్ పేపర్ల బాక్సులకు హైటెక్ జీపీఎస్ ట్రాకింగ్ సిస్టమ్స్ ఏర్పాటు చేస్తున్నారు. పరీక్షా కేంద్రాల్లో అభ్యర్థుల బయోమెట్రిక్ గుర్తింపును పకడ్బందీగా పరిశీలిస్తారు. రీ-ఎగ్జామ్‌కు ముందు సోషల్ మీడియాలో నకిలీ పేపర్లు అమ్ముతూ విద్యార్థులను మోసం చేసే ముఠాలపై కఠిన చర్యలు తీసుకునేందుకు.. మరోవైపు సైబర్ విభాగాన్ని రంగంలోకి దించారు. గతంలో జరిగిన తప్పుల కారణంగా పరీక్ష రద్దయినందున, ఈ రీ-టెస్ట్ కోసం హాజరయ్యే విద్యార్థుల నుంచి ఎలాంటి అదనపు ఫీజు వసూలు చేయడం లేదని విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ స్పష్టం చేశారు. దీనికి అయ్యే పూర్తి ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందని, అభ్యర్థులు ఎలాంటి వదంతులను నమ్మకుండా ప్రశాంతంగా పరీక్షకు సిద్ధం కావాలని ఎన్టీఏ కోరింది. మరో రెండు వారాల్లో నీట్ యూజీ 2026 రీ-ఎగ్జామినేషన్ జరగనుంది. పేపర్ లీక్ ఆరోపణలతో ఇప్పటికే ఓసారి పరీక్షను రద్దు చేయడంతో రీ-టెస్ట్ నిర్వహణ విషయంలో ఎన్టీఏ అత్యంత అప్రమత్తతతో వ్యవహరిస్తోంది. పేపర్ తయారీ దశ నుంచే కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసింది. రీ-ఎగ్జామ్ ప్రశ్నపత్రాల తయారీలో పాల్గొన్న నిపుణులను రహస్య ప్రదేశంలో లాక్‌డౌన్‌లో ఉంచినట్లు తెలుస్తోంది. ఈమేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. నీట్ యూజీ పేపర్ తయారుచేసిన నిపుణులు, పర్యవేక్షకులు, ట్రాన్స్‌లేటర్లు సహా ఈ పక్రియలో భాగస్వాములైన ప్రతిఒక్కరినీ ప్రస్తుతం అత్యంత భద్రత కలిగిన రహస్య ప్రాంతంలో ఉంచినట్లు సదరు వర్గాలు పేర్కొన్నాయి. వీరిపై భద్రతా అధికారులు నిరంతర పర్యవేక్షణ ఉంచారని తెలిపాయి. మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, స్మార్ట్‌వాచీలు, ఇతర కమ్యూనికేషన్ పరికరాలేవీ వీరికి అందుబాటులో ఉంచలేదట. కేవలం అనుమతి పొందిన సిబ్బందికి మాత్రమే ఈ ప్రాంగణంలోకి ప్రవేశం కల్పిస్తున్నారు. జూన్ 21న నీట్ రీ-ఎగ్జామ్ పూర్తయ్యేంతవరకు వీరు ఈ లాక్‌డౌన్‌లోనే ఉండనున్నట్లు సదరు వర్గాలు పేర్కొన్నాయి. పేపర్ తయారీ నుంచి ప్రింటింగ్, ప్యాకేజింగ్, స్టోరేజీ, రవాణా, పంపిణీ వరకు అన్ని దశల్లో బహుళ అంచెల భద్రతా వ్యవస్థను అమలుచేస్తున్నారు. పేపర్ రవాణా కోసం వాయుసేన విమానాలను వినియోగించనున్నారు. ఇదిలాఉండగా.. రీ-ఎగ్జామ్ పేపర్ సైతం లీక్ అయిందంటూ ఇటీవల వార్తలు వచ్చాయి. దీన్ని ఎన్టీఏ తీవ్రంగా ఖండించింది. సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న ఈ దుష్ప్రచారం అవాస్తవం, మోసపూరితమని పేర్కొంది. అభ్యర్థులు, వారి తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని, మోసగాళ్ల మాటలు నమ్మొద్దని విజ్ఞప్తి చేసింది. జూన్ 21న దేశవ్యాప్తంగా 551 నగరాల్లో మధ్యాహ్నం 2 గంటల నుంచి 5.15 వరకు నీట్ యూజీ రీ-ఎగ్జామినేషన్ జరగనుంది.

### సర్ ప్రక్రియతో లక్షలాది మంది ఓట్లు గల్లంతు

### రాజకీయ వేధింపులకు దర్యాప్తు సంస్థల దుర్వినియోగం

### ఇండియాకూటమి భేటీలో కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**




ప్రధాని నరేంద్ర మోదీ పాలనతో భారతదేశం సమస్యల్లో పడిందని అఖిల భారత కాంగ్రెస్ కమిటీ చీఫ్ మల్లికార్జున ఖర్గే అన్నారు. మోదీ హయాంలో రాజ్యాంగంపై నిరంతరం దాడులు జరుగుతున్నాయని.. బీజేపీయేతర రాష్ట్రాలపై కేంద్రం వివక్ష చూపుతోందని మండిపడ్డారు. కేంద్ర దర్యాప్తు సంస్థలను రాజకీయ వేధింపులకు వాడుకుంటున్నారని ఆరోపించారు. సోమవారం ఢిల్లీలోని కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో ఇండియా బ్లాక్ కూటమి పార్టీల నేతలు సమావేశమయ్యారు. మోదీ ప్రభుత్వంలో దేశం ఎదుర్కొంటున్న రాజకీయ, ఆర్థిక, సామాజిక, విదేశాంగ విధాన సవాళ్లపై చర్చించారు. ఈ సందర్భంగా కూటమి పార్టీలను ఉద్దేశించి ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే ప్రసంగించారు. దేశ ఆర్థిక పరిస్థితి అత్యంత ఆందోళనకరంగా ఉందని ఆయన అన్నారు. ఉద్యోగాల కల్పనకు అవసరమైన పెట్టుబడులు దేశానికి రావడం లేదని పేర్కొన్నారు. పలు రంగాల్లో ప్రైవేట్ గుత్తాధిపత్యాలు పెరుగుతున్నాయని తెలిపారు. మరోవైపు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ తో లక్షలాది మంది ప్రజలు ఓటు హక్కును కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంఎస్ఎంఈ రంగం తీవ్ర సంక్షోభంలో పడిందన్నారు. మోదీ ప్రభుత్వంలో పరీక్షల నిర్వహణ వైఫల్యాలతో యువత నష్టపోతున్నారని ఖర్గే చెప్పుకొచ్చారు. మూడేళ్ల క్రితం ఇండియా కూటమి ఏర్పడిందని, పార్లమెంటులో ఇటీవల దాని బలం ఏంటో అధికార పక్షం రుచి చూసిందన్నారు. లోక్‌సభలో మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన డీలిమిటేషన్ బిల్లును ఓడించేందుకు ఈ ఏడాది ఏప్రిల్ 17న కూటమి పార్టీలు దృఢంగా ఏకమయ్యాయని ఖర్గే ప్రశంసించారు. ఇప్పుడు ఆ స్ఫూర్తిని మరింత బలోపేతం చేసుకుని ముందుకు సాగాలన్నారు. దేశం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రతిపక్షం ఐక్యంగా ఉండాలన్నారు. కీలక సమావేశానికి 23 ప్రతిపక్ష పార్టీల నేతలు హాజరయ్యారు. వారిలో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, అఖిలేష్ యాదవ్, తేజస్వీ యాదవ్, మమతా బెనర్జీ, దీపాంకర్ భట్టాచార్య, మెహబూబా ముఫ్తీ, సుప్రియా సూలే, ట్రివన్ థోల్ తదితరులు ఉన్నారు. అయితే, కీలక భాగస్వాములైన డీఎంకే, ఆప్ పార్టీలు మాత్రం సమావేశానికి దూరంగా ఉన్నాయి.

## బొగ్గు దిగుమతలును తగ్గించే యత్నం

### బొగ్గు ఉత్పత్తిలో స్వయం సమృద్ధి దిశగా భారత్

### మైనింగ్, కోల్ రంగాల్లో విప్లవాత్మక మార్పులు

### ప్రస్తుతం 189 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు

### గత 12 ఏళ్లుగా ప్రధాని మోడీ నిరంతర కృషితో పురోగతి

### కోల్ రంగంలో సంస్కరణలతో ఐదులక్షల మందికి ఉపాధి

### క్రిటికల్ మినరల్స్ కోసం అర్జెంటీనాతో ఒప్పందం

### కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి

**హైదరాబాద్,**

క్రమంగా విదేశాల నుంచి బొగ్గు దిగుమతులను తగ్గించే పనిలో ఉన్నామని కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. నూతన భారత నిర్మాణంలో బొగ్గు రంగం కీలక పాత్ర పోషిస్తోందని కిషన్‌రెడ్డి అన్నారు. ప్రతి వారం బొగ్గు ఉత్పత్తి, సరఫరాపై ప్రధాని మోదీ పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. హైదరాబాద్‌లో మీడియాతో కిషన్‌రెడ్డి మాట్లాడారు. గతంలో రూ. 1.89లక్షల కోట్ల బొగ్గు కుంభకోణం జరిగిందని కాగ్ నివేదిక ఇచ్చింది. కాంగ్రెస్ హయాంలో ఇచ్చిన కోల్ మైన్స్‌ను సుప్రీంకోర్టు రద్దు చేసింది. ఎన్డీయే ప్రభుత్వం వచ్చాక బొగ్గు రంగంలో కీలక సంస్కరణలు తీసుకొచ్చాం అన్నారు. ప్రస్తుతం 189 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నాయి. గతంలో బొగ్గును చైనా, ఆస్ట్రేలియా, ఇండోనేషియా నుంచి దిగుమతి చేసుకునేవాళ్లం. అయితే ఇప్పుడు ఇతర దేశాల నుంచి బొగ్గు దిగుమతి తగ్గించే ప్రయత్నం చేస్తున్నాం అని వివరించారు. అండర్‌గ్రౌండ్ కోల్ గ్యాసిఫికేషన్‌పై అధ్యయనం చేస్తున్నాం. ఈనెల 11న ప్రైవేట్ కంపెనీలతో చర్చిస్తాం. 2028 నాటికి అన్ని కోల్ బ్లాక్స్ మూసేస్తాం. క్రిటికల్ మినరల్స్ మిషన్ ప్రయోగానికి రూ. 1,500 కోట్లు కేటాయించాం. 24 క్రిటికల్ మినరల్స్‌ను దిగుమతి చేసుకుంటున్నాం. అర్జెంటీనాలో 6 క్రిటికల్ మినరల్స్ బ్లాక్స్ తీసుకున్నాం అని కిషన్‌రెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వం గత 12 సంవత్సరాలుగా దేశ అభివృద్ధి కోసం అనేక కీలక సంస్కరణలు అమలు చేసిందని కిషన్ రెడ్డి తెలిపారు. ముఖ్యంగా మైనింగ్, కోల్ రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చామని ఆయన పేర్కొన్నారు. గతంలో బొగ్గు రంగం అవినీతి, అక్రమాలు, అరకొర నిధులతో ఇబ్బందులు ఎదుర్కొనేదని, కానీ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ఈ రంగం పూర్తిగా రూపాంతరం చెందిందన్నారు. కోల్ రంగంలో సంస్కరణల ఫలితంగా దేశవ్యాప్తంగా సుమారు ఐదులక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పించామని కిషన్ రెడ్డి వెల్లడించారు. యూపీఏ ప్రభుత్వ హయాంలో బొగ్గు కేటాయింపుల వ్యవహారంలో అవినీతి ఆరోపణలు వెల్లువెత్తాయని.. అప్పటి కేంద్ర బొగ్గు మంత్రి జైలుకు వెళ్లిన పరిస్థితులు ఏర్పడ్డాయని గుర్తు చేశారు. ప్రస్తుతం కోల్ రంగం పారదర్శకంగా, సమర్థవంతంగా పనిచేస్తోందని అన్నారు. ప్రపంచంలో బొగ్గు వినియోగంలో చైనా తర్వాత భారత్ రెండో స్థానంలో ఉందని, దేశ విద్యుత్ ఉత్పత్తిలో 72శాతం బొగ్గుపైనే ఆధారపడి ఉందని మంత్రి వివరించారు. ఈ ఏడాది దేశం ఒక బిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి మైలురాయిని చేరుకుందని తెలిపారు. ప్రస్తుతం దేశ అవసరాలకు సరిపడేలా 80 రోజుల బొగ్గు నిల్వలు అందుబాటులో ఉన్నాయని, విద్యుత్ ఉత్పత్తికి ఎలాంటి అంతరాయం కలగకుండా కోల్ సంస్థలు పనిచేస్తున్నాయని చెప్పారు. స్టీల్, ఎరువుల పరిశ్రమలతో పాటు అనేక రంగాలకు బొగ్గు కీలక ముడి పదార్థమని పేర్కొన్న కిషన్ రెడ్డి, గతంలో విదేశాల నుంచి భారీగా బొగ్గు దిగుమతి చేసుకునే పరిస్థితి ఉండేదని, ఇప్పుడు దేశీయ ఉత్పత్తి పెరగడంతో దిగుమతులు గణనీయంగా తగ్గాయని తెలిపారు. మైనింగ్ ప్రాంతాల్లో రైల్వే మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తూ రవాణా ఖర్చులు తగ్గించే చర్యలు చేపడుతు న్నామని చెప్పారు. క్రిటికల్ మినరల్స్ విషయంలో ప్రపంచవ్యాప్తంగా తీవ్ర పోటీ నెలకొందని, వాటి కోసం దేశాధినేతలను కూడా కిడ్నాప్ చేసే స్థాయికి పరిస్థితులు వెళ్లాయని ఆయన వ్యాఖ్యానించారు. ఆపరేషన్ సిందూర్ అనంతరం భారత్‌కు ఒక పొరుగు దేశం కీలక ఖనిజాల సరఫరాను నిలిపివేసిందని తెలిపారు. ఈ నేపథ్యంలో క్రిటికల్ మినరల్స్‌లో స్వయం సమృద్ధి సాధించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలతో ముందుకెళ్తోందన్నారు. ప్రధాని మోదీ విదేశీ పర్యటనల్లో కూడా కీలక ఖనిజాల సరఫరాపై వివిధ దేశాలతో ఒప్పందాలు కుదుర్చుకుంటున్నారని చెప్పారు. కోల్ ఆధారంగా సింథటిక్ గ్యాస్ తయారీపై కూడా ప్రభుత్వం దృష్టి సారించిందని కిషన్ రెడ్డి వెల్లడించారు.

## స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు

### 24 క్యారెట్ల ధర .1,51,690కు చేరిక

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

గత వారమంతా తగ్గిన బంగారం ధరలు అదే ట్రెండ్‌ను కొనసాగిస్తున్నాయి. ఈ వారం మొదటి రోజునే మళ్లీ ధరల్లో కోత పడింది. భారత్‌లో మేలిమి బంగారం ధర సగటున రూ. 1000 మేర తగ్గింది. వెండి మాత్రం స్థిరంగా కొనసాగుతోంది. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, సోమవారం ఉదయం 10.30 గంటల సమయంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,51,690కు పడిపోయింది. క్రితం ముగింపుతో పోలిస్తే ధరలో రూ. 1,040ల మేర కోత పడింది. 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి కూడా రూ. 950ల మేర తగ్గి రూ. 1,39,050కు చేరుకుంది. నగరంలో వెండి ధర మాత్రం స్థిరంగా కొనసాగుతోంది. కిలో వెండి రూ. 2.7 లక్షలుగా ఉంది. విజయవాడలో కూడా దాదాపుగా ఇవే ధరలు కొనసాగుతున్నాయి. దేశంలోని ఇతర నగరాల విషయానికి వస్తే చెన్నైలో ప్రస్తుతం 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ. 1,53,490గా, 22 క్యారెట్ల బంగారం ధర రూ. 1,40,700గా ఉంది. ముంబైలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి రూ. 1,51,690ల వద్ద కొనసాగుతుండగా 22 క్యారెట్ల పసిడి రూ. 1,39,050ల వద్ద ట్రేడవుతోంది. దేశరాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం (10 గ్రాములు) ధర రూ. 1,51,840గా, 22 క్యారెట్ల బంగారం ధర రూ. 1,39,200గా ఉంది. వివిధ నగరాల్లో కిలో వెండి ధర రూ. 2.6 లక్షల నుంచి రూ. 2.7 లక్షల మధ్య కొనసాగుతోంది.

## నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో చేపమందు పంపిణీ

### ఏర్పాట్లను పరిశీలించిన సిపి సజ్జన్నార్

### పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు

### పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ డైవర్షన్

**హైదరాబాద్,**

చేప మందు పంపిణీ సందర్భంగా నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో భద్రతా ఏర్పాట్లను హైదరాబాద్ సీపీ సజ్జనార్ పరిశీలించారు. భద్రతా ఏర్పాట్లపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. క్యూలైన్లు, కౌంటర్లు, మినీ కమాండ్ కంట్రోల్ సెంటర్ పని తీరును పరిశీలించారు. సీపీతో పాటు జాయింట్ సీపీ తఫ్సీర్ ఇక్బాల్, ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్, గోల్కొండ డీసీపీ చంద్ర మోహన్ ఏర్పాట్లను పరిశీలించారు. ఇప్పటికే నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌కు చేప మందు భక్తులు వేలాదిగా తరలివస్తున్నారు. దీంతో నాంపల్లి మెట్రో పరిసర ప్రాంతాల్లో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వాహనాలు నెమ్మదిగా కదులుతున్న పరిస్థితి. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో భక్తుల కోసం చేప ప్రసాదం పంపిణీ సందర్భంగా వైద్య, అగ్నిమాపక శాఖలు ప్రత్యేక ఏర్పాట్లు చేశాయి. చేప ప్రసాదం కోసం వచ్చిన వారి కోసం 3 హెల్త్ క్యాంప్‌లను అందుబాటులో ఉంచారు. అత్యవసర పరిస్థితుల కోసం 5 అంబులెన్సులను సిద్ధం చేశారు. అస్వస్థతకు గురైన వారికి అక్కడికక్కడే ప్రాథమిక చికిత్స అందించనున్నారు. అవసరమైతే ఉస్మానియా ఆస్పత్రికి తరలింపుకు ఏర్పాట్లు చేశారు. వైద్య సిబ్బందితో హెల్త్ టీమ్ 24 గంటలూ అప్రమత్తంగా ఉండనుంది. భద్రతా చర్యల్లో భాగంగా 3 ÷ర్ ఇంజిన్లు అందుబాటులో ఉన్నాయి.

## ఆశాజనకంగా నైరుతి విస్తరణ

### పలు ప్రాంతాల్లో తగ్గిన పగటి ఉష్ణోగ్రతలు

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

నైరుతి రుతుపవనాలు ఆశాజనకంగా ముందుకు విస్తరిస్తున్నాయి. దీనిప్రభావంతో చాలా ప్రాంతాల్లో పగటి ఉష్ణోగ్రతలు పడిపోయాయి. రెండు, మూడు రోజుల్లో తెలంగాణ లోకి రుతుపవనాలు ప్రవేశిస్తాయని అధికారులు తెలిపారు. వచ్చే నాలుగు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఓ మోస్తరు భారీ వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపింది. వికారాబాద్, సంగారెడ్డి, నారాయణపేట, మహబూబ్‌నగర్, గద్వాల, వనపర్తి, నాగర్‌కర్నూల్, నల్లగొండ, రంగారెడ్డి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నట్లు అధికారులు తెలిపారు. హైదరాబాద్ నగరంలో సాయంత్రం నుంచి రాత్రి వరకు పశ్చిమ-దక్షిణ ప్రాంతాల్లో ఓ మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని పేర్కొన్నది. ఈనెల 10వతేదీ వరకు హైదరాబాద్ నగరానికి ఎల్లో అలర్ట్ జారీచేసింది. నాలుగు రోజులు నగరంలో భారీ వర్షాలతోపాటు ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. గంటకు 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని పేర్కొన్నది. గడిచిన 24 గంటల్లో రాష్ట్రంలోని వనపర్తి, వికారాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి, హైదరాబాద్, యాదాద్రి -భువనగిరి జిల్లాల్లో మోస్తరు వర్షా లు కురిసినట్లు వాతావరణశాఖ అధికారులు తెలిపారు. వనపర్తి జిల్లా ఏదుల మండలంలో అత్యధికంగా 5.08 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. వికారాబాద్ జిల్లా తాండూరులో 4.73 సెంటీమీటర్లు, చౌదాపూర్‌లో 3.58, మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా బాచుపల్లిలో 4.06, రంగారెడ్డి జిల్లా మాడ్గులలో 4.44, వనపర్తి జిల్లా రేవెల్లిలో 3.38, పన్గల్‌లో 2.72, జోగుళాంబ గద్వాల జిల్లా అ లంపూర్‌లో 2.56, యాదాద్రి-భువనగిరి జిల్లాలో 2.48సెంటీమీటర్ల చొప్పున వర్షపాతం నమోదైంది.

## టీఎంసీకి మరో ఎదురుదెబ్బ

### రాజ్యసభ ఎంపి సుఖేందు శేఖర్ రాయ్ రాజీనామా

**కోల్‌కతా,**

టీఎంసీ కి మరో ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీ ఎంపీ సుఖేందు శేఖర్ రాయ్ తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. టీఎంసీతో తన బంధాన్ని తెంచుకుంటున్నట్లు వెల్లడించారు. పార్టీ అసెంబ్లీ సభ్యుల్లో తిరుగుబాటు పార్లమెంట్ వైపు కూడా పాకొచ్చని ఇటీవలే ఆయన పార్టీ తీరుపై అసంతృప్తి వ్యక్తంచేశారు. టీఎంసీలో అంతర్గత విభేదాలు పెరుగుతున్న వేళ ఆయన పార్టీ నుంచి వైదొలగడం ప్రాధాన్యం సంతరించుకుంది. టీఎంసీలో అత్యంత వాక్చాతుర్యం గల సీనియర్ నాయకులలో ఒకరిగా సుఖేందు పేరు సంపాదించారు. పార్టీని వీడుతున్నట్లు సుఖేందు తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీకి లేఖ రాశారు. అందులో పార్టీలో విచ్చలవిడిగా పెరిగిపోయిన అవినీతిని, మహిళలపై తీవ్ర అణచివేతను, విద్య, ఆరోగ్య సంరక్షణ, పరిశ్రమ, ఉపాధి, శాంతిభద్రతలతో సహా పలు రంగాలలో నెలకొన్న తీవ్ర అరాచకాన్ని ప్రజలు తిరస్కరించారని పేర్కొన్నారు. మరోవైపు భాజపాపై ప్రశంసలు కురిపించారు. బెంగాల్ చరిత్రలో తొలిసారిగా ఓటర్లు ఆ పార్టీకి భారీ విజయాన్ని అందించారన్నారు. ఎన్నికల ప్రచార సమయంలో ఇచ్చిన హామీల అమలు దిశగా కొత్తగా ఎన్నికైన ప్రభుత్వం ఇప్పటికే చర్యలు ప్రారంభించిందని ప్రశంసించారు. ఇప్పటికే దాదాపు 61 మంది ఎమ్మెల్యేలు పార్టీ రెబల్ నేత రితబ్రతకు మద్దతివ్వడంతో శాసనసభలో ప్రతిపక్ష నాయకుడిగా స్పీకర్ ఆయనను నియమించారు. అసమ్మతి ఎమ్మెల్యేలతో ఆ పార్టీ ఎంపీలు కూడా టచ్‌లో ఉన్నట్లు వార్తలు వస్తున్న నేపథ్యంలో సుఖేందు తన పదవికి రాజీనామా చేయడం గమనార్హం.

# బడిబాటలో విద్యార్థుల నమోదు పెంపొందించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 08:**

జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ఈ విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల నమోదు



పెంపొందించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు, జిల్లా విద్యాశాఖ సహాయ సంచాలకులు లలిత లతో కలిసి పాఠశాల సముదాయాల ప్రధానోపాధ్యాయులు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల ప్రత్యేక అధికారులు, ఆదర్శ పాఠశాలల ప్రిన్సిపాల్ లతో జూమ్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య



మాట్లాడుతూ, జూన్ 15వ తేదీన పాఠశాలలు ప్రారంభం అవుతున్న దృష్ట్యా పాఠశాల తరగతి గదులు, ఆవరణ శుభ్రం చేయించాలని, వంటగది, వంట పాత్రలు శుభ్రపరచాలని, మధ్యాహ్న భోజనానికి అవసరమైన బియ్యం సమకూర్చుకోవాలని తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాలకు పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు చేరుకున్నాయని, వెంటనే పాఠశాలలకు చేరవేయాలని మండల విద్యాధికారులకు సూచించారు. బడిబాట కార్యక్రమంలో గత సంవత్సరంలో ఉన్న నమోదు కంటే ఈ సంవత్సరం 10 శాతం అడ్మిషన్లు పెంపొందించేలా కృషి చేయాలని తెలిపారు. ప్రతి ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తన పాఠశాలలో 5, 7, 8 తరగతి పూర్తి చేసిన ప్రతి విద్యార్థి సమీప ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో తప్పకుండా చేర్పించి సంబంధిత నూతన పాఠశాల ప్రధానోపాధ్యాయులచేయు డైస్ స్టూడెంట్ మాడ్యూల్ లో ఇంపోర్ట్ చేయించాలని, విద్యార్థుల నూతన పాఠశాల, ప్రవేశ వివరాలను మండల విద్యాధికారికి నిర్ణీత నమూనాలో సమర్పించాలని తెలిపారు. 10వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు సమీప జూనియర్ కళాశాలలో చేర్పించాలని, ప్రతి విద్యార్థి ప్రాథమిక పాఠశాల దశ నుండి ఇంటర్మీడియట్ దశ వరకు నిరాటంకంగా చదువు కొనసాగించేలా డ్రాప్ అవుట్ కాకుండా చూడాలని, తద్వారా 100 శాతం విద్యాభివృద్ధి సాధ్యమవుతుందని తెలియజేశారు. ప్రతి ప్రభుత్వ, ప్రైవేటు యాజమాన్య పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తమ పాఠశాలను వదిలి వెళుతున్న విద్యార్థులకు బదిలీ సర్టిఫికెట్ ఇచ్చే క్రమంలో తప్పకుండా విద్యార్థి నూతనంగా ప్రవేశం పొందిన పాఠశాల, ప్రవేశ వివరాలను నిర్ణీత నమూనాలో రికార్డులో భద్రపరచాలని, మండల విద్యాధికారికి సమర్పించాలని, తద్వారా డ్రాప్ బాక్స్ లో ఏ విద్యార్థి ఉండకుండా, డ్రాప్ అవుట్ కాకుండా చూడాలని తెలిపారు. భవిత కేంద్రాలు సరైన క్రమంలో నడిచే విధంగా మండల విద్యాధికారులు చర్యలు తీసుకోవాలని, జూన్ 15న ఏదైనా పాఠశాల పున:ప్రారంభం కానట్లయితే సంబంధిత ప్రధానోపాధ్యాయులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని, మధ్యాహ్న భోజనం మొదటి రోజు నుండి అమలు చేయాలని తెలిపారు. ప్రైవేటు పాఠశాలలు తాము వసూలు చేస్తున్న ఫీజుల వివరాలను నోటీస్ బోర్డ్ పై ప్రదర్శించాలని, మండల విద్యాధికారులు ప్రైవేట్ పాఠశాలలను పర్యవేక్షణ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ సెక్టోరల్ అధికారులు ఎం భరత్ కుమార్, జే సత్తయ్య, కె కృష్ణమూర్తి, కే విజయలక్ష్మి, ఏ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 08:**

ప్రజల సంక్షేమం, అభివృద్ధి దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డు లో కొనసాగుతున్న ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం పనులను ఆకస్మికంగా సందర్శించి పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందుబాటులో ఉంచేందుకు 129.25 కోట్ల రూపాయలతో ప్రభుత్వ ఆసుపత్రి, 23.75 కోట్ల రూపాయలతో క్రిటికల్ కేర్ విభాగం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రజలకు వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక సభల ద్వారా ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 08:**

ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన గ్రామ, డివిజన్, వార్డు సభలలో ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాల అమలు, ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 31, 32 డివిజన్లకు సంబంధించి లక్ష్మీ గార్డెన్స్ లో నిర్వహించిన డివిజన్ సభకు డిసిపి ఎ భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య, మంచిర్యాల నగరపాలక సంస్థ కమిషనర్ అన్వేష్, మేయర్ ధర్ని మధుకర్, 31వ డివిజన్ కార్పొరేటర్ సంపత్ రెడ్డి లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రత్యేక గ్రామ, డివిజన్, వార్డు సభలు నిర్వహించి, పారిశుధ్యం, ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ, అరైవ్– అలైవ్, ఇందిరమ్మ ఇండ్లు, సంబంధిత అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఘన వ్యర్థాల నిర్వహణ సక్రమంగా చేపట్టాలని, తడి చెత్త, పొడి చెత్త, ఎలక్ట్రానిక్ వ్యర్థాలు వేరువేరుగా సేకరించి నిర్వీర్యం చేయడం ద్వారా పర్యావరణ సమతుల్యత దెబ్బతినకుండా ఉంటుందని తెలిపారు. పారిశుధ్య నిర్వహణ సక్రమంగా కొనసాగించినట్లయితే వ్యాధుల నియంత్రణ సులభతరం అవుతుందని, వర్షం వచ్చినప్పుడు లోతట్టు ప్రాంతాలలో నీరు నిల్వ కాకుండా ఉంటుందని తెలిపారు. ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించాలని, బూత్ స్థాయి అధికారులు, బూత్ స్థాయి ఏజెంట్ల సహకారంతో ఇంటింటికి తిరిగి ఎన్యుమరేషన్ ఫారాల అందజేత, స్వీకరణ, చనిపోయిన, డబుల్, షిఫ్టెడ్ ఓటర్ల తొలగింపు ప్రక్రియ క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలని, ఓటరు మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అరైవ్– అలైవ్ కార్యక్రమం నిర్వహించడం ద్వారా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, వాహనదారులు హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని తెలిపారు. విద్యావవస్థ బలోపేతం దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ద్వారా అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని, గత సంవత్సరం లాగానే ఈ విద్యా సంవత్సరం కూడా ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్యను పెంపొందించాలని తెలిపారు. 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఈ విద్యా సంవత్సరం నుండి మధ్యాహ్న భోజనంతో పాటు అల్పాహార పథకం కూడా అందించడం జరుగుతుందని, జూనియర్ కళాశాలలలో విద్యార్థులకు మధ్యాహ్న




భోజన పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. డిసిపి మాట్లాడుతూ, ప్రజలందరూ ట్రాఫిక్ నియమ నిబంధనలు, రోడ్డు భద్రత నియమాలు పాటించడం, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడం ద్వారా అకస్మాత్తుగా జరిగే ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. రాత్రి సమయంలో డ్రంక్ అండ్ డ్రైవ్, ట్రిపుల్ రైడింగ్ పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, బాలికల సంరక్షణ కొరకు షీ టీం సభ్యులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని తెలిపారు. యువత మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా చూడాలని, తెలిసిన వాళ్ళు ఎవరైనా మత్తు పదార్థాలు వినియోగించినట్లు సమాచారం ఇస్తే వారిని డి–అడిక్షన్ సెంటర్ కు తరలించి కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల సంబంధిత ప్రొసీడింగ్స్ ను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## హత్య కేసును ఛేదించిన మక్తల్ పోలీసులు

**-- ముగ్గురు నిందితుల అరెస్ట్: నారాయణపేట డీఎస్పీ నల్లపు లింగయ్య**

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, జూన్,08)**

నారాయణపేట జిల్లా మక్తల్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన హత్య కేసును పోలీసులు చాకచక్యంగా ఛేదించి ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసినట్లు నారాయణపేట డీఎస్పీ శ్రీ నల్లపు లింగయ్య ప్రెస్‌మీట్‌లో వెల్లడించారు. తేదీ 03.06.2026న సాయంత్రం సుమారు 5.30 గంటల సమయంలో మరికల్ మండల కేంద్రానికి చెందిన బోడి రాజు (44)ను నిందితులు అల్లెం నాగరాజు, సిరిగిరి భాను ప్రకాష్, ఆనంపల్లి భాస్కర్‌లు ముందస్తు పథకం ప్రకారం తమ వెంట తీసుకెళ్లారు. మృతుడు బోడి రాజు పేరుపై సుమారు రూ.50 లక్షల విలువైన జీవిత బీమా (ఇన్సూరెన్స్) పాలసీ ఉండటంతో, ఆ డబ్బును పొందాలనే ఉద్దేశంతో నిందితులు కుట్ర పన్నినట్లు విచారణలో వెల్లడైంది. పథకం ప్రకారం మృతుడికి అధికంగా మద్యం తాగించి సామన్‌పల్లి గ్రామ శివారులోని నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి, అక్కడ కట్టెలు మరియు రాళ్లతో దాడి చేసి హత్య చేశారు. అనంతరం ఘటనను రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించే ప్రయత్నంలో భాగంగా గాయపడిన బోడి రాజును భాను ప్రకాష్‌కు చెందిన కారులో హైదరాబాద్‌లోని ఉస్మానియా జనరల్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. తదుపరి నిందితులు మృతుడి కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి, దండు చౌరస్తా సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగిందని, చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించినప్పటికీ మరణించినట్లు తప్పుడు సమాచారం అందించారు. ఈ మేరకు తేదీ 04.06.2026న మృతుడి కుటుంబ సభ్యులు మక్తల్ పోలీస్ స్టేషన్‌లో రోడ్డు ప్రమాద మరణంగా ఫిర్యాదు



చేశారు. దర్యాప్తులో భాగంగా మక్తల్ ఎస్సై రాజు వాహనదారుడైన సిరిగిరి భాను ప్రకాష్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా, దండు చౌరస్తా వద్ద ఎటువంటి రోడ్డు ప్రమాదం జరగలేదని తేలింది. దీంతో నిందితులను లోతుగా విచారించగా హత్య కుట్ర వెలుగులోకి వచ్చింది. దర్యాప్తులో భాగంగా అట్టి కారు డ్రైవర్ భాను ప్రకాష్ ను పోలీసులు తమదైన శైలిలో విచారించగా హత్య చేసింది తమే అని అంగీకరించడం జరిగింది.

## వానాకాలం వ్యవసాయ సాగుకు ముందస్తు కార్యాచరణ.. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 08:**

రాబోయే వానాకాలం వ్యవసాయ సీజన్‌కు సంబంధించి రైతులకు అవసరమైన అవగాహన కల్పించాలని, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ప్రణాళిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ తో కలిసి జిల్లా వ్యవసాయ శాఖ సహాయ అధికారులు, వ్యవసాయ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, భారత వాతావరణ శాఖ నివేదిక ప్రకారం జూన్, జూలై నెలల్లో సాధారణ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉండగా, ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో గత 5–6 సంవత్సరాలతో పోలిస్తే సగటు కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఎల్–నినో ప్రభావం కారణంగా వాతావరణంలో వచ్చే మార్పులను దృష్టిలో ఉంచుకొని రైతులకు ముందస్తు అవగాహన కల్పించాలని తెలిపారు. రైతులు పంటల వైవిధ్యీకరణ, మిశ్రమ, స్వల్పకాలిక పంటల సాగు, వంటి ప్రత్యామ్నాయ వ్యవసాయ పద్ధతులను అనుసరించేలా అవగాహన కల్పించాలని, విత్తనాలు వేసే ముందు కనీసం 3 నుండి 4 రోజుల పాటు వర్షాలు కురిసి, భూమిలో ఒకటి నుండి ఒకటిన్నర అడుగుల లోతు వరకు తగిన తేమ ఉన్న తర్వాతే విత్తనాలు విత్తాలని రైతులకు సూచనలు అందించాలని తెలిపారు. ఆయిల్ పామ్ సాగు విస్తరణతో పాటు మొక్కజొన్న సాగును ప్రోత్సహించాలని, పంట అవశేషాలను పొలాలలో తగులబెట్టే చర్యలను పూర్తిగా నిరోధించాల్సిన అవసరం ఉందని తెలిపారు. పంట అవశేషాల దహనం వల్ల వాయు కాలుష్యం పెరగడం, ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడటమే కాకుండా నేలలో సారం తగ్గిపోవడం వంటి అనేక నష్టాలు కలుగుతాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం పొలాలలో పంట అవశేషాలను తగులబెట్టే రైతులపై గ్రామపంచాయతీల ద్వారా 2 వేల 500 రూపాయల నుండి 15 వేల రూపాయల వరకు జరిమానా విధించబడుతుందని, జరిమానా చెల్లించని రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే ధాన్యానికి టోకెన్ల జారీని నిలిపివేసే చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎల్–నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు 08 రకాల సన్న ధాన్యం సాగు చేసేలా ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. రసాయన వ్యవసాయం నుండి సహజ, సేంద్రియ వ్యవసాయానికి రైతులను మళ్లించే లక్ష్యంతో అమలు చేస్తున్న జాతీయ సహజ వ్యవసాయ మిషన్ కార్యక్రమాన్ని గ్రామస్థాయిలో విస్తృతంగా ప్రచారం చేయాలని తెలిపారు. జిల్లాలో ఏర్పాటు చేసిన 17 క్లస్టర్లలో ప్రతి క్లస్టర్‌కు 125 మంది రైతులకు సహజ వ్యవసాయంపై శిక్షణ అందించి, దశల వారీగా సహజ వ్యవసాయ విధానాల వైపు మళ్లించాలని, నానో యూరియా వినియోగం, ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. రాబోయే 10 రోజుల పాటు వ్యవసాయ అధికారులు తప్పనిసరిగా గ్రామాల వారీగా పర్యటించి రైతులతో సమావేశాలు నిర్వహించాలని, వాతావరణ పరిస్థితులకు అనుగుణమైన సాగు పద్ధతులు, పంటల ఎంపిక, నీటి వినియోగం, సహజ వ్యవసాయం వంటి అంశాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ప్రతి మండలంలో రైతు నమోదు కార్యక్రమ నిర్వహణను క్రమబద్ధంగా చేపట్టి, గ్రామ పర్యటనల అనంతరం నివేదికలను సమర్పించాలని తెలిపారు. వానాకాలం సీజన్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ జిల్లా అధికారులు, మండల స్థాయి వ్యవసాయ అధికారులు, సహాయ వ్యవసాయ అధికారులు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.


## ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 08:**

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు పి చంద్రయ్య, వి రాములు, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్ లతో కలిసి అర్జిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. జన్నారం మండల కేంద్రానికి చెందిన రాజు గౌడ్ తాను డిగ్రీ, పిజిడిసిఏ, డిఈడి పూర్తి చేశానని, గతంలో కంటి వెలుగు కార్యక్రమంలో పనిచేశానని, తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. చెన్నూరు మండలం దుగ్నేపల్లి గ్రామానికి చెందిన సైదల పద్మ తన ప్రజా పాలన వివరాలను దుగ్నేపల్లి గ్రామపంచాయతీ నుండి చెన్నూరు మున్సిపాలిటీకి మార్పు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. బెల్లంపల్లి మండలం బట్వాన్ పల్లి గ్రామానికి చెందిన కదారి బీరయ్య తనకు గ్రామ శివారులో వ్యవసాయ భూమి ఉందని, ఊరిలోని అందరి ఇళ్ళ నుండి వచ్చే మురుగునీరు తన భూమిలోకి రావడంతో వ్యవసాయ సాగు చేయలేకపోతున్నానని, ఈ విషయమై తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణంలోని సుభాష్ రోడ్ కు చెందిన జె శాంతయ్య తాను సింగరేణి ఉద్యోగం చేసి పదవి విరమణ పొందానని, తాను కష్టార్జితంతో కొనుగోలు చేసిన ఇంటిని తన పెద్ద కుమారుడు ఆక్రమించుకున్నాడని, తన చిన్న కుమారునికి సింగరేణి ఉద్యోగం కల్పించానని, ప్రస్తుతం తన కుమారులు తన, తన భార్య బాగోగులు చూడడం లేదని, ఈ విషయమై తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. భూపాలపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రానికి చెందిన బుర్ర లచ్చయ్య తన తండ్రి పేరిట జైపూర్ మండలం షెట్ పల్లి గ్రామ శివారులో భూమి ఉందని, ఆయన మరణానంతరం కొందరు అక్రమంగా పట్టా చేసుకున్నారని, ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. భీమారం మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన అంగడి రాములు తనకు గతంలో 88 శాతం దివ్యాంగత్వం నిర్ధారించబడి పింఛన్ మంజూరు అయిందని, ఇప్పుడు తక్కువ శాతంతో నిర్ధారించడంతో పింఛన్ ఆగిపోయిందని, నిరుపేద అయిన తన పరిస్థితి అర్థం చేసుకొని పింఛన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణంలోని హమాలివాడ ప్రాంతవాసులు తమ ప్రాంతంలోని రైల్వే గేట్ వెనక ఏర్పాటు చేస్తున్న బార్ కం రెస్టారెంట్ నివాస గృహాల మధ్యన రైల్వే ఫుడ్ ఓవర్ బ్రిడ్జికి అతి సమీపంలో ఉన్నందున అభ్యంతరాలు తెలుపుతున్నామని, బార్– రెస్టారెంట్ ఏర్పాటు నిలుపుదల చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. పిడిఎస్యూ ప్రతినిధులు తమ దరఖాస్తులో ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల ఫీజుల పట్టిక నోటీస్ బోర్డులో ప్రదర్శించాలని కోరారు. చెన్నూరు పట్టణంలోని పద్మ నగర్ కు చెందిన తన్నీరు ప్రమీల నిరుపేద అయిన తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించే దిశగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# ఆర్థిక మోసాలకు అడ్డుకట్ట ఏదీ ?

ఆర్థిక కుంభకోణాలు, మోసాలను పసిగట్టలేక పోతున్నారు. దేశంలో ఎవరు ఎలా దోచేస్తున్నారో గుర్తించడం లేదు. అధికారంలో ఉన్నవారిది ఒక రకమైన దోపిడీ, ఆర్థికంగా ఉన్నవారిది మరో రకమైన దోపిడీ అన్నట్లుగా కాలం నడుస్తోంది. అధికారంలో ఉండి ఆర్థిక మోసాలకు పాల్పడ్డ వారిని ఏమీ చేయడం లేదు. వారు అక్రమాలకు పాల్పడ్డట్లు రుజువులున్నా బోను ఎక్కించడం లేదు. తమ అధికారాన్ని అడ్డం పెట్టుకుని ఇష్టారాజ్యంగా చేస్తున్న పనులపై నిఘా లేకుండా పోయింది. అజమాయిషీ లేదు. విచారణలు లేవు. తెలంగాణలో కాళేశ్వరం కథ కంచికి చేరింది. లక్షకోట్లు పెట్టి ఓ ప్రాజెక్ట్ కడితే అందులో అవతవకలు, ఆర్థిక మోసాలు జరిగాయన్న వారే దానిపై విచారణ జరిపించడం లేదు. ఇ- కార్ రేసులో నేరుగా విదేశీ సంస్థకు డబ్బులు చెల్లించినా కిమ్మనడం లేదు. ఎపిలో రుషికొండపై జగన్ ప్యాలెస్‌లు కట్టుకుంటే చర్యలు లేవు. మద్యం కుంభకోణానికి పాల్పడితే దిక్కులేదు. భూకుంభకోణ్యాలు జరుగుతున్నా పట్టించుకోవడం లేదు. ఇప్పటికే దేశంలో అనేక ఆర్థిక మోసాలు జరిగాయి.

విజయ్ మాల్యా, నీరవ్ మోడీ, లలిత్ మోడీ వంటివారు దేశం బయటనే ఉన్నారు. వారిపై ఎలాంటి చర్యలు లేవు. దేశంలో కొందరు బ్యాంకులకు ఎగనామం వేస్తున్నా పట్టింపు లేదు. ఇవన్నీ కూడా ఇతరకుల ఆదర్శంగా నిలుస్తున్నాయని భావించాలి. తాజాగా రాజేష్ ఎక్స్‌పోర్ట్ లిమిటెడ్ (ఆర్ఇఎల్) భారీ ఆర్థిక అరాచకం దేశంలోనే కాదు అంతర్జాతీయ కార్పొరేట్ రంగాన్ని షేక్ చేస్తోంది. ఇలాంటి వారు మోసం చేస్తున్నా..గుర్తించలేక పోయారు. ఎల్ఐసి లాంటి సంస్థ ఇందులో పెట్టుబడులు పెట్టి ఇప్పుడు భారీగా నష్టపోయింది. ఆర్థిక మోసాలను ఎంత చాకచక్యంగా చక్కబెట్టవచ్చో 'లక్కీ భాస్కర్' మూవీలో చూపించారు. 1980లనాటి షేర్ల స్కామ్ కింగ్ పిన్ బిగ్‌బుల్ హర్షద్ మెహతా షేర్ మార్కెట్‌ను ఎలా మోసం చేశడో గుర్తుండే ఉంటుంది. వ్యవస్థలోని లొసుగులను తమకు అనుకూలంగా మార్చుకొంటున్న పలువురు భారీ అక్రమాలకు బరితెగిస్తున్నారు. వారి చేతుల్లో ఎంతోమంది అమాయకులు మోసపోతున్నారు. సహారా ఇండియా, అగ్రిగోల్డ్, లీఫిన్ ఇండియా లాంటి సంస్థలు కూడా ఎంతగా మోసం చేశాయో చూసాం. ఇటీవల నల్లగొండ, కర్నూలు జిల్లాలో మైక్రో ఫైనాన్స్ మోసం బయటపడింది. అయినా ప్రభుత్వాలు కళ్లు తెరవడం లేదు. కఠిన నిర్ణయాలు తీసుకోవడం లేదు. చిట్టీల పేరుతో గ్రామాలు మొదలు పట్టణ్యాల వరకు కోట్లల్లో మోసలు చేస్తూనే ఉన్నారు. తాజాగా బెంగళూరుకు చెందిన ప్రముఖ బంగారం, ఆభరణాల దిగ్గజం ఆర్ఇఎల్ తన వాస్తవ ఆదాయాన్ని రూ.15.15 లక్షల కోట్లు అధికంగా చూపించి, తన షేర్ వాల్యూను భారీగా పెంచుకొని, మదుపరులను, అలాగే ప్రభుత్వ వ్యవస్థలను మోసగించినట్లు ప్రాథమికంగా నిర్ధారణ అయింది. ఈ విషయాన్ని సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా సెబి విచారిస్తే తప్ప వెలుగులోకి రాలేదు. ఆర్ఇఎల్ స్కాం దేశ కార్పొరేట్ చరిత్రలో అతిపెద్ద కుంభకోణంగా చెబుతున్నారు. ఇలాంటి స్కామే 2009లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సత్యం కంపెనీలో జరిగింది. రూ.7,800 కోట్ల మేర కంపెనీ బ్యాలెన్స్‌షీట్‌లో తేడా వచ్చింది. ఎక్కువ ఆదాయం చూపించి సత్యం కంపెనీ షేర్ విలువను పెంచుకుందని ఆరోపణలొచ్చాయి. ఈ కేసులో సత్యం కంపెనీ అధినేత రామలింగరాజుకు ఏడేళ్ల జైలు శిక్ష పడింది. అమెరికాకు చెందిన హిండెన్‌బర్గ్ రిసెర్చ్ సంస్థ అదానీ కంపెనీ ఆర్థిక మోసాలను ఆధారాలతో సహా 2003 జనవరిలో బయటపెట్టడం పెను సంచలనం అయింది. ఆదానీ గ్రూపు తమ షేర్ విలువను పెంచుకునేందుకు గ్రూపు ఆదాయాన్ని అధికంగా చూపించడంతోపాటు పలు ఆర్థిక అవకతవకలకు పాల్పడిందన్నది ప్రధాన అభియోగం. దాంతో అదానీ ఆర్థిక సామ్రాజ్యం రూ.లక్షల కోట్ల మేర పతనమైంది. తూతూ మంత్రంగా సెబి దర్యాప్తు సాగింది. చివరికి అదానీ గ్రూపుపై 'హిండెన్‌బర్గ్'వి ఆధారాల్లేని ఆరోపణలుగా కొట్టిపారేసింది. ఉదారవాద ఆర్థిక విధానాలే ఆర్థిక స్కాంలకు మూలం. ఓ సామాన్యుడు సెబీకి లేఖ రాయడం, అది విచరణ చేయడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. ఆర్ఇఎల్ కంపెనీ ప్రమోటర్, ప్రస్తుత ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ అయిన రాజేష్ మెహతాను సెక్యూర్టీస్ మార్కెట్ నుంచి తాత్కాలికంగా నిషేధించింది. ఆర్ఇఎల్ అక్రమాలను కేంద్ర ప్రభుత్వ సంస్థలుకానీ, నిఘా విభాగాలు కానీ గుర్తించలేకపోవడం వ్యవస్థీకృతంగా ఉన్న జాడ్యంగా చూడాలి. ఒక సాధారణ ఇన్వెస్టర్ 2025లో ఇ-మెయిల్‌లో చేసిన ఫిర్యాదుతో తీగ లాగితే డొంక కదిలింది. సెబి రంగంలోకి దిగి దర్యాప్తు చేపట్టినా, కంపెనీకి సంబంధించిన ఆడిట్ రిపోర్టులను చూపించమని పలు మార్లు నోటీసులిచ్చినా ఆర్ఇఎల్ యాజమాన్యం సహకరించలేదు. అందుకే సెబి ఆ సంస్థ స్కాంపై నివేదిక వెల్లడించాల్సి వచ్చింది. రార్పొరేట్ స్కాంలన్నింటిలో దండలో దారంలో కనిపించేది విదేశాల్లో ఆ సంస్థలు ఏర్పాటు చేసే అనుబంధ




షెల్, సూట్‌కేస్ కంపెనీలు, వాటి ద్వారా ఈ దేశంలో అక్రమాలు. ఆర్ఇఎల్ కూడా అదే చేసింది. సిట్జర్లాండ్ నుంచి కథ నడిపించింది. ప్రపంచంలోనే అతిపెద్ద గోల్డ్ రిఫయినరీ 'వాల్కంబీ'ని 2015లో కొనుగోలు చేసింది. సంస్థ ఆదాయాన్ని రూ.వందల కోట్లను వేలు లక్షల కోట్లుగా తప్పుడు పద్ధతుల్లో చూపించింది. సంస్థ సి.ఎం.డి. రాజేష్ మెహతా తన వ్యక్తిగత ఖాతాలకు సంస్థ నిధులను భారీగా నిబంధనలకు విరుద్ధంగా మళ్లించారు. సంస్థలో కీలక స్థానాల్లో ఉన్న మరి కొంత మంది సైతం ఇదే పని చేశారు. ఈ కఠోర విషయాలను సెబినే వెల్లడించింది. కంపెనీ కార్పొరేట్ గవర్నెన్స్ లోపభూయిష్టంగా ఉందని ఇప్పుడు గుర్తించడం ప్రభుత్వ వ్యవస్థల పనితీరులో డొల్లతనానికి నిదర్శనం. ఇలాంటివి ఇంకా ఎన్ని జరుగుతున్నాయో తెలియదు. బయటపడితే తప్ప తెలుసుకోలేం. ప్రజలు అనేక విధాలుగా ఇప్పుడు మోసపోతున్నారు. ఈ క్రమంలో పకడ్బందీ చర్యలతో ఆర్థిక మోసాలకు కళ్లెం వేయాలి. కేవలం సైబర్ మోసాలే కాకుండా ఇలాంటి బడా మోసాలపైనా దృష్టి సారించాలి.

# ప్రజావాణి ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి..జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

సంగారెడ్డి ప్రతినిధి, అక్షరకలం..

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అందుతున్న ఫిర్యాదులు, వినతులను సమగ్రంగా పరిశీలించి, సమస్యల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సంగీత, పాండుతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణిలో అందిన ప్రతి అర్జీని సంబంధిత అధికారులు సానుకూల దృక్పథంతో స్వీకరించి, క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయిలో విచారణ జరిపి, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజావాణిలో అందిన ప్రతి వినతిపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తూ, పెండింగ్‌లో ఉంచకుండా చర్యలు చేపట్టాలని చెప్పారు. ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన సేవలు



అందించడంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. అందిన ఫిర్యాదులను సంబంధిత శాఖలకు పంపించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలోని వివిధ డివిజన్లు మరియు కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమాల్లో మొత్తం 70 ఫిర్యాదులు అందినట్లు అధికారులు తెలిపారు. వాటిలో కలెక్టరేట్‌లో 27, సంగారెడ్డి డివిజన్‌లో 17, ఆందోల్ డివిజన్‌లో 5, నారాయణఖేడ్ డివిజన్‌లో 11, జహీరాబాద్ డివిజన్‌లో 10 ఫిర్యాదులు అందినట్లు వెల్లడించారు. అంతకుముందు, హెచ్‌పీవీ వ్యాక్సిన్ ప్రయోజనాలు, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణలో దాని ప్రాధాన్యత, అలాగే అతిసార వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రూపొందించిన అవగాహన పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సంగీత, పాండు, జిల్లా స్థాయి అధికారులు, రెవెన్యూ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# క్రికెటర్ నెవీన్ మానిత్ ను అభినందించిన టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

## క్రికెట్ లో మరింతగా రాణించేందుకు తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని క్రికెటర్ మానిత్ కు హామీ

సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..

సంగారెడ్డి పట్టణానికి చెందిన వర్ధమాన క్రికెటర్ నెవిన్ మానిత్‌ను టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. మానిత్ ప్రతిభను మానిత్ తండ్రి, కాంగ్రెస్ నాయకుడు, ఫిజియోథెరపిస్ట్ అయిన మధు ద్వారా తెలుసుకున్న ఆయన, భవిష్యత్తులో మంచి క్రికెటర్ గా ఎదగడానికి తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. మానిత్ ఇంకా మెరుగైన శిక్షణ పొందడానికి, వేర్వేరు టోర్నమెంట్లలో ఆడటానికి అయ్యే పూర్తి ఖర్చులను తానే భరిస్తానని జగ్గారెడ్డి భరోసా ఇచ్చారు. భవిష్యత్తులో మరింత బాగా ఆడి సంగారెడ్డి జిల్లాకు, తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని జగ్గారెడ్డి ఆకాంక్షించారు. జాతీయ స్థాయిలో రాణి స్తున్న 18 ఏళ్ల నవీన్ మానిత్ ఇటీవలే ఇంటర్ పూర్తి చేశాడు. చిన్నప్పటి నుండి



క్రికెట్ మీద ఉన్న ఇష్టంతో కష్టపడి ఆడుతూ రాణిస్తున్నాడు.

:జాతీయ స్థాయి లో ప్రతిభ

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌జీఎఫ్ఐ) తరపున 2024 లో బీహార్ (పాట్నా) లో జరిగిన అండర్-17 జాతీయ పోటీల్లో తెలంగాణ తరపున ఆడాడు. 2026 లో చండీగఢ్‌లో జరిగిన అండర్-19 జాతీయ పోటీల్లో కూడా పాల్గొని రాణించాడు. వెంకటస్వామి గోల్డ్ కప్ సీనియర్ లీగ్‌లో మెదక్ జిల్లా తరపున ఆడుతూ మహబూబ్‌నగర్ జట్టుపై హాఫ్ సెంచరీ చేశాడు. ఢిల్లీలోని ఒక ప్రముఖ క్లబ్ తరపున ఆడుతూ అద్భుతమైన సెంచరీ చేశాడు ప్రస్తుతం హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (ఎచ్ సి ఏ ) లీగ్స్‌లో స్పోర్టి క్లబ్ తరపున ౹20, వన్డే, టూ-డే మ్యాచ్‌లు ఆడుతున్నాడు.

కోచ్‌ల శిక్షణలో రాటుదేలి..

ఆరవ తరగతి నుంచే ఎమ్మెస్ క్రికెట్ అకాడమీలో కోచ్ చంద్రమౌళి, ఇనాం దగ్గర మానిత్ క్రికెట్ నేర్చుకున్నాడు. ఎచ్ సి ఏ ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి ప్రోత్సాహంతో మరింతగా ఎదిగాడు. ప్రస్తుతం హైదరాబాద్‌లోని ఇక్బాల్ క్రికెట్ అకాడమీలో కోచ్ ఇక్బాల్ దగ్గర శిక్షణ పొందుతున్నాడు.. ఈ అభినందన కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత్ కిషన్, మాజీ క్రికెటర్ రఘు తదితరులు పాల్గొని మానిత్‌ను అభినందించారు. జగ్గారెడ్డి ఇచ్చిన మద్దతుతో మానిత్ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని క్రీడాభిమానులు ఆశాభావం వ్యక్తంచేశారు.

# ఈవీఎం గోదాం త్రైమాసిక తనిఖీ నిర్వహించిన....- జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్....

మెదక్/ కొల్చారం జూన్ 08(అక్షర కలం):-

ఈవీఎం గోదాం ను జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ త్రైమాసిక తనిఖీ నిర్వహించారు. సోమవారం జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ కలెక్టరేట్ ఆవరణలోని ఈవీఎం గోదాంను గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో త్రైమాసిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గోదాం సీల్ ను పరిశీలించారు. గోదాంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరు, అగ్నిప్రమాదాల నివారణ కోసం ఏర్పాటు చేసిన ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు, ఇతర భద్రతా పరికరాలను తనిఖీ చేశారు. అత్యవసర పరిస్థితులు తలెత్తిన సందర్భంలో అనుసరించాల్సిన భద్రతా చర్యలపై సంబంధిత సిబ్బందికి సూచనలు జారీ చేశారు. గోదాం వద్ద ఏర్పాటు చేసిన పోలీసు బందోబస్తు, భద్రతా రిజిస్టర్లు, సందర్శకుల నమోదు




పుస్తకాలను పరిశీలించారు. ఈవీఎంల భద్రత విషయంలో ఎటువంటి అలసత్వం ప్రదర్శించరాదని భద్రతా సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం ఆదేశాలు, మార్గదర్శకాల మేరకు ఈవీఎంలు, వీవీప్యాట్ల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను నిర్ధారించేందుకు ప్రతి నెల గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోదాం తనిఖీలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈవీఎంల భద్రత విషయంలో ఎటువంటి రాజీ లేకుండా 24 గంటలు భద్రతా ప్రమాణాలను పకడ్బందీగా అమలు చేస్తున్నామని, గోదాంలోని భద్రతా ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ గఫార్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధి ద్వారా మరింత మెరుగైన వైద్య సేవలు..... - జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్....

మెదక్/కొల్చారం జూన్ 08(అక్షర కలం):-

వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రభుత్వ ఆసుపత్రిల అభివృద్ధి ద్వారా మరింత మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో గల పిల్లి కొట్యాల్ ఏరియాలో గల మాతా శిశు సంరక్షణ కేంద్రంలో జి జి హెచ్ ఎస్ సూపరిండెంట్ డాక్టర్ సునీత,ఆధ్వర్యంలోనిర్వహించిన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో ఆర్ఎంఓ డాక్టర్ షర్మిల, జి జి హెచ్ ఎస్ ఆర్ ఎం ఓ రేవతి డి సి హెచ్ ఎస్ శివదయాల్, ప్రిన్సిపల్ నితిన్ కాబ్రా హెచ్ ఓ డి జనరల్ మెడిసిన్ డాక్టర్ రవీంద్ర కుమార్, డాక్టర్ రాజేశ్వరి , మత్తు వైద్య నిపుణురాలు డాక్టర్ పావని, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు. బోస్ రాజశేఖర్ , బోని, కౌన్సిలర్ విశ్వం లతో కలిసి ఆసుపత్రుల అభివృద్ధి సంఘం సమావేశానికి జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులను అభివృద్ధి చేయడం ద్వారా ప్రజలకు మరింత మెరుగైన, వేగవంతమైన వైద్య సేవలు



అందించడం జరుగుతుందని తెలిపారు. మాతా శిశు సంరక్షణ కేంద్రం ఆసుపత్రి అభివృద్ధి పనులకు గాను అవసరమైన బడ్జెట్ కేటాయింపు కొరకు ప్రతిపాదించడం జరిగిందని, ఇందులో భాగంగా ఆసుపత్రి ఇన్ఫ్రాస్ట్రక్చర్, సిబ్బంది నియామకం, ఆసుపత్రి నిర్వహణ, అంబులెన్స్ ఇతర అంశాలకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకంలో శస్త్ర చికిత్స, వైద్య పరికరాలు, పెండింగ్ బిల్లుల కోసం చర్చించడం జరిగింది అన్నారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలతో మర్యాదగా వ్యవహరించాలని, ఆ దిశగా నర్సులు, ఆసుపత్రి సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బందికి శిక్షణ అందించాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలోని వార్డులు, పరిసర ప్రాంతాలలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, , ఆసుపత్రిలో ప్రజా ప్రయోజనకరంగా అవసరమైన సౌకర్యాల కల్పనకు ప్రతిపాదనలు అందించాలని తెలిపారు. అనంతరం నూతనంగా నిర్మించి, ప్రారంభానికి సిద్ధంగా ఉన్న క్రిటికల్ కేర్ విభాగాన్ని కలెక్టర్ సందర్శించి, వైద్యాధికారులకు పలు సలహాలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది, అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పట్టణంలోని 15,16 వార్డులలో ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక ప్రత్యేక సభ లు.

అక్షర కలం / ఇల్లందు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా ఇల్లందు శాసనసభ్యులు కొరం కనకయ్య ఆదేశానుసారం, మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర సూచనలతో 15 వార్డు కౌన్సిలర్ సుదర్శన్ కోరి 16 వార్డు మున్సిపల్ కౌన్సిలర్ ఉల్లింగ విజయలక్ష్మి సతీష్ ఆధ్వర్యంలో వారి అధ్యక్షతన వార్డు సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ రాబోవు వర్షాకాలంలో ప్రజలందరూ సీజన్ వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు, వార్డులో నీరు నిలువ ఉండకుండా ఎప్పటికప్పుడు చెత్తను డంప్యాడ్ కు చేరవేయాలని, కాలువల్లో నీరు ఆగకుండా వెళ్లే విధంగా చూడాలని పారిశుద్ధ కార్మికులకు సూచించారు. వార్డు ప్రజలు తమ ఇంటి పర్యావరణంలో వాడిన కొబ్బరి బోండాలు పాత టైర్లు కుండీలలో నీరు నిలవకుండా జాగ్రత్త పడటం వలన దోమల ఈగల ద్వారా సంక్రమించే వ్యాధుల నుండి మన కుటుంబాలను సంరక్షించుకోవాలన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండు సంవత్సరాల కాలంలో అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిందని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రతి మధ్యతరగతి కుటుంబానికి రెండు వందల యూనిట్ల ఉచిత కరెంట్, 500 కే గ్యాస్ సిలిండర్, మహిళలకు వడ్డీ లేని రుణాలు, దేశంలో ఎక్కడా లేనివిధంగా ప్రతి నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మించడం, ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇండ్లు,ఏకకాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే అని తెలిపారు. రైతు భరోసా, అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి తెల్ల రేషన్ కార్డులు ప్రతి మనిషికి 6 కేజీల సన్న బియ్యం, నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలతోపాటు అనేక సంక్షేమ పథకాలు అమలు పరుస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే అని తెలిపారు. ఈ కార్యక్రమములో 15 వార్డులో 23 పింఛన్ దరకాస్తులు వచ్చాయి. ఇతర సమస్యలపై కౌన్సిలర్లు మాట్లాడారు. కాంగ్రెస్ పట్టణ వర్కింగ్ ప్రసిడెంట్ సుదర్శన్ కోరి, సీనియర్ కాంగ్రెస్సునాయకులు ఉల్లింగ సతీష్ వార్డు ఆ ఫీసర్ లావణ్య, శ్రీనివాసరావు,లీలావతి,నాగయ్య సోనమ్మి వారి, చంద్రమ్మ,అంగన్వాడీ టీచర్ అక్కిరాజు శారద,సుమతి కోరి,




అక్షరకలం
తెలుగు దినపత్రిక

## ఆట

# వైభవ్‌కు ఎక్కడ బంతి వేయాలో కూడా అర్థం కాలేదు

## సన్‌రైజర్స్ స్టార్ ఆల్‌రౌండర్ లియామ్ లివింగ్‌స్టోన్




సన్‌రైజర్స్ హైదరాబాద్ ఐపీఎల్ 2026 నుంచి బయటకు రావడానికి ఏకైక కారణం వైభవ్ సూర్యవంశీ. రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన ఎలిమినేటర్ మ్యాచ్‌లో వైభవ్ సృష్టించిన విధ్వంసం అంతా ఇంతా కాదు. కేవలం 29 బంతుల్లోనే 97 పరుగులతో ఊచకోత కోశాడు. అయితే, ఆ రోజు బౌలర్లకు వైభవ్‌కు ఎక్కడ బంతి వేయాలో కూడా అర్థం కాలేదని.. అలాంటి ఆటను తానెప్పుడూ చూడలేదంటూ సన్‌రైజర్స్ హైదరాబాద్ స్టార్ ఆల్‌రౌండర్ లియామ్ లివింగ్‌స్టోన్ ఓ పోడ్‌కాస్ట్‌లో చెప్పాడు. ఐపీఎల్ 2026లో వైభవ్ సూర్యవంశీ సృష్టించిన విధ్వంసం అంతా ఇంతా కాదు. ముఖ్యంగా ఎలిమినేటర్ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌కి కాళ రాత్రి మిగిల్చాడు. ఆ రాత్రి సూర్యవంశీ బాదే బాదుడుకు బంతి ఎక్కడ వేయాలో కూడా బౌలర్లకు అర్థం కాలేదని సన్‌రైజర్స్ హైదరాబాద్ స్టార్ ప్లేయర్ మళ్లీ గుర్తు తెచ్చుకున్నాడు. 15 ఏళ్ల ఈ బుడ్డోడు క్రికెట్ చరిత్రలో గుర్తుండిపోయే ఇన్నింగ్స్‌లు ఆడాడు. ముల్లాన్‌పూర్ వేదికగా జరిగిన సన్‌రైజర్స్ హైదరాబాద్ - రాజస్థాన్ రాయల్స్ ఎలిమినేటర్ మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ కేవలం 29 బంతుల్లోనే 97 పరుగులు చేశాడు. ఐపీఎల్ ఫాస్టెస్ట్ సెంచరీ రికార్డు బ్రేక్ చేస్తారని అందరూ ఊహించారు. వైభవ్ విధ్వంసానికి సన్‌రైజర్స్ హైదరాబాద్ ఇంటిదారి పట్టాల్సి వచ్చింది. గుజరాత్ టైటాన్స్‌తో జరిగి క్వాలిఫయర్ 2లో కూడా వైభవ్ 96 పరుగులతో రాణించడం విశేషం. అయితే, సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై 12 సిక్సర్లు బాదిన వైభవ్ బౌలర్లకు చుక్కలు చూయించాడని సన్‌రైజర్స్ ప్లేయర్ లియామ్ లివింగ్‌స్టోన్ అన్నాడు. తన కెరీర్‌లో ఏడు ఐపీఎల్ సీజన్‌లు ఆడానని.. ఎంతో మంది మంచి ప్లేయర్లను చూశానని.. కానీ ఇలాంటి ప్లేయర్‌ను మాత్రం చూడలేదంటూ ఓ పోడ్‌కాస్ట్‌లో షాకింగ్‌గా చెప్పాడు. “నా కెరీర్‌లో ఇలాంటోడిని చూడలేదు. ఏడు సీజన్‌లుగా నేను ఐపీఎల్‌లోనే ఉన్నాను. నేను ఎంతో మంది మంచి ప్లేయర్లతో ఆడాను, కానీ ఇలాంటి ఆటగాడిని మాత్రం చూడలేదు. అతడు బంతిని కొట్టే విధానమే వేరు, చాలా క్లీన్‌గా షాట్లు ఆడతాడు. నిజం చెప్పాలంటే అతడు బంతిని రాంగ్‌గా ఆడటం చాలా అరుదనే చెప్పొచ్చు. టోర్నమెంట్ మొత్తం చూసినా మిస్ హిట్ చేసిన సందర్భాలు దాదాపు లేవు.



మొదటి సారి మేము బౌన్సర్‌తో అతడిని ఔట్ చేశాం. తొలి బంతికే అతడు బంతిని నేరుగా గాల్లోకి లేపాడు. కానీ, టోర్నమెంట్ ప్రారంభం నుంచి చివరి వరకు అతని ఆటలో వచ్చిన మార్పు చాలా అద్భుతం. మేము బౌన్సర్ వేస్తే థర్డ్ మ్యాన్ మీదుగా బౌండరీ కొట్టేవాడు. ఈ వైపు బంతి వేస్తే అటు కొట్టేవాడు. ఫుల్ లెంగ్త్ వేస్తే మరో వైపు పంపేవాడు. లో ఫుల్‌టాస్ వేస్తే కూడా గ్యాప్‌ల్లోకి పంపించేవాడు. అప్పుడు మాకు ఎక్కడ బౌలింగ్ చేయాలి అనేది ఒక్క నిమిషం అర్థం కాలేదు” అంటూ లియామ్ లివింగ్‌స్టోన్ స్టిక్ టు క్రికెట్ పోడ్‌కాస్ట్‌లో అన్నాడు. వైభవ్ సూర్యవంశీ 776 పరుగులతో ఐపీఎల్ 2026 సీజన్‌లో అత్యధిక పరుగులు చేసి ఆరెంజ్ క్యాప్ సొంతం చేసుకున్నాడు.

# వైభవ్ పై మనసుపారేసుకున్న రిద్ధిమా పాఠక్

ఐపీఎల్ సమరంలో వీరోచితమైన ఆట తీరు ప్రదర్శించి వరల్డ్ వైడ్‌గా ఫేమస్ అయిన 15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ తన నిర్భయమైన బ్యాటింగ్‌తో అందరినీ ఆకట్టుకున్నాడు. వైభవ్ సాధించిన విజయాలు దేశీయంగా, అంతర్జాతీయంగా అన్నిచోట్లా ప్రశంసలు అందుకుంటున్నాయి. ఇటీవల, 2026 ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో ఆరెంజ్ క్యాప్ గెలుచుకున్న అతి పిన్న వయస్కుడైన ఆటగాడిగా వైభవ్ నిలిచాడు.రాజస్థాన్ రాయల్స్ తరపున ఆడిన వైభవ్ 16 మ్యాచ్‌లలో ఐదు అర్ధశతకాలు, ఒక శతకంతో సహా 776 పరుగులు సాధించాడు. స్పోర్ట్స్ యాంకర్ రిద్ధిమా పాఠక్ వైభవ్ అద్భుత ప్రదర్శనను ప్రశంసిస్తూ, అతడిని బీహార్ అతిపెద్ద బ్రాండ్ అంబాసిడర్ అని అభివర్ణించారు. దీనికి సంబంధిన వీడియోని కూడా ఇన్‌స్టాలో పోస్ట్ చేయడంతో వైరల్ అవుతోంది.వైభవ్ సూర్యవంశీ బీహార్‌లోని సమస్తిపూర్ జిల్లా తాజ్‌పూర్ గ్రామానికి చెందినవాడు. అతను బీహార్ తరపున దేశీయ క్రికెట్ ఆడతాడు. అయితే ఈసారి ఐపీఎల్‌లో తన విజృంభణ చూపించడంతో పిల్లాడు కాస్తా క్రికెట్ పిడుగు అంటూ పొగడ్తలతో ముంచెత్తారు. క్రికెట్ లెజెండ్స్, సెలబ్రిటీలు సైతం ఈ కుర్రాడి ఆటతీరు, రికార్డులు బద్దలు కొట్టడంపై స్పందించారు. బీహార్‌కు అంతర్జాతీయంగా కీర్తిని తెచ్చిపెట్టిన వైభవ్ గురించి తన ఇన్‌స్టాగ్రామ్ వీడియోలో రిద్ధిమా పాఠక్ ఇంట్రెస్టింగ్ కామెంట్ చేశారు. చిన్నప్పుడు స్కూల్లోనూ, కాలేజీలోనూ ‘మీరు ఎక్కడి నుండి వచ్చారు?’ అని మమ్మల్ని అడిగినప్పుడు, మేము బీహార్ వాసులమని చెప్పడానికి సంకోచించేవాళ్ళమని కాని ఇప్పుడు గర్వంగా ఉందని చెప్పుకొచ్చింది. ఎందుకంటే లాలూ ప్రసాద్ యాదవ్ బీహార్‌కు అలాంటి ఇమేజ్ ఏదీ ఇవ్వలేదు. కానీ ఆ తర్వాత రెండు అద్భుతమైన విషయాలు జరిగాయి. మొదటిది మహేంద్ర సింగ్ ధోని, రెండవది, ‘గ్యాంగ్స్ ఆఫ్ వాస్సేపూర్’ సినిమా. ఈ రెండూ బీహారీలలో కొంత ఉత్సాహాన్ని నింపాయి.కానీ దీని వల్ల వచ్చిన మంచి ప్రచారం మొత్తం బీహార్ నుండి విడిపోయి కొత్త రాష్ట్రంగా ఏర్పడిన జార్ఖండ్‌కు చేరిందని పాఠక్ తెలిపారు. అయితే ఇప్పుడు ముందుకు వచ్చిన వ్యక్తి వైభవ్ సూర్యవంశీ. అతను పూర్తిస్థాయి బీహారీ.


అక్షరకలం
తెలుగు దినపత్రిక

## సినిమా
CINEMA



# త్వరలోనే ఇరుముడి థీమ్ సాంగ్ విడుదల


మాస్ మహారాజా రవితేజ, డైరెక్టర్ శివ నిర్వాణ కాంబినేషన్‌లో రూపుదిద్దుకుంటున్న మోస్ట్ అవేటెడ్ ప్రాజెక్ట్ 'ఇరుముడి' నుంచి అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న ఒక సాలిడ్ అప్‌డేట్ వచ్చేసింది. ఇప్పటికే ఈ మూవీ నుంచి గ్లింప్స్‌ను విడుదల చేయగా.. ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటుంది. అయితే తాజాగా ఈ సినిమా నుంచి ఒక ప్రత్యేకమైన సాంగ్ అప్‌డేట్‌ను మేకర్స్ సోషల్ మీడియా వేదికగా అధికారికంగా పంచుకున్నారు. గత కొన్ని రోజులుగా అభిమానుల నుంచి వస్తున్న భారీ రిక్వెస్ట్‌లను పరిగణనలోకి తీసుకుని, ఈ సినిమాకు సంబంధించిన పవర్‌ఫుల్ 'ఇరుముడి' థీమ్ సాంగ్‌ను త్వరలోనే విడుదల చేయబోతున్నట్లు చిత్ర బృందం ప్రకటించింది. ఈ పాట 'విల్లాది వీరుడు వీర మణికంఠుడు' అనే పవర్‌ఫుల్ అయ్యప్ప స్వామి భక్తి గీతంగా ఉండబోతోందని తెలుస్తుంది.



# పెద్ది థియేటర్‌లో ఉపాసన హంగామా

తన ఆటలతో అభిమానులకు ఫుల్ ట్రీట్ ఇచ్చాడు రామ్ చరణ్. ఆయన హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో తెరకెక్కిన 'పెద్ది' థియేటర్‌లలో సందడి చేస్తోంది. ఈ చిత్రం ప్రీమియర్స్‌లో రామ్ చరణ్ భార్య ఉపాసన ఎంజాయ్ చేశారు. హైదరాబాద్ బాలానగర్‌లో స్పెషల్ స్క్రీనింగ్‌కు వచ్చిన ఉపాసన , అభిమానుల మధ్య సినిమా చూసి వారిలో ఉత్సాహం నింపారు. రామ్ చరణ్ ఎంట్రీ సమయంలో పేపర్‌లు ఎగరేసి జోష్ పెంచారు. ఫ్యాన్స్‌తో పాటు ఆమె కూడా ఉత్సాహంగా అరుస్తూ కనిపించారు. ప్రస్తుతం ఈ వీడియోలు వైరల్ అవుతున్నాయి. ఇక పెద్ది హిట్ టాక్ రావడంతో థియేటర్‌ల వద్ద పండగ వాతావరణం నెలకొంది. రామ్ చరణ్ నటనను ప్రశంసిస్తూ సెలబ్రిటీలు పోస్ట్‌లు పెడుతున్నారు. కష్టానికి తగిన ప్రతిఫలం దక్కిందంటూ అభినందిస్తున్నారు.



# ప్రశాంత్ నీల్‌కు ఎన్టీఆర్ బర్త్‌డే విషెస్

ఇండియన్ స్టార్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ పుట్టినరోజు సందర్భంగా అగ్ర కథానాయకుడు జూనియర్ ఎన్టీఆర్ సోషల్ మీడియా వేదికగా ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ప్రశాంత్ నీల్‌తో ఉన్న సాన్నిహిత్యాన్ని, అలాగే వీరిద్దరి కాంబినేషన్‌లో రాబోయే డ్రాగన్ సినిమాను గుర్తుచేస్తూ.. ఎన్టీఆర్ పెట్టిన పోస్ట్ ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారింది. ఈ ట్వీట్‌లో ఎన్టీఆర్ స్పందిస్తూ.. ‘పుట్టినరోజు శుభాకాంక్షలు డైరెక్టర్ గారూ.. మీరు చెప్పే కథలంత గొప్పగా ఈ ఏడాది మీకు సాగాలని కోరుకుంటున్నాను. మన కాంబినేషన్‌లో రాబోయే ప్రాజెక్ట్ కోసం, మన భవిష్యత్తు ప్రయాణం కోసం నేను ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను ప్రశాంత్ అంటూ ఎన్టీఆర్ రాసుకొచ్చారు. ఈ పోస్ట్‌లో ప్రశాంత్ నీల్‌ను ఉద్దేశించి ఎన్టీఆర్ కన్నడ పదం 'అవరే' (గారూ) అని సంబోధించడం ఇరు భాషల అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటోంది. 'కేజీఎఫ్', 'సలార్' వంటి ఇండస్ట్రీ హిట్ చిత్రాలతో సంచలనం సృష్టించిన ప్రశాంత్ నీల్, ఎన్టీఆర్ కాంబినేషన్‌లో రాబోయే భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ డ్రాగన్ పై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. ఈ చిత్రం జూన్ 11న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.

అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# నక్ష సర్వే'ను వేగవంతం చేయండి

## సీఎస్ రామకృష్ణారావు ఆదేశం

అక్షరకలం నల్గొండ



పైలెట్ పద్ధతిలో ఎంపిక చేసిన మున్సిపల్ పట్టణ ప్రాంతాలలోని స్థలాలు, భూములు, మౌలిక సదుపాయాల ఖచ్చిత సమాచారనికై ఉద్దేశించి మిర్యాలగూడ మున్సిపాలిటీలో చేపట్టిన "నక్ష సర్వే" కార్యక్రమాన్ని జూలై చివరి నాటికి పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి తెలియజేశారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు నక్ష సర్వే కు పైలెట్ పథకం కింద ఎంపికైన మున్సిపాలిటీలలో సర్వే పురోగతి పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమం కింద నల్గొండ జిల్లాలో మిర్యాలగూడ మున్సిపాలిటీ ఎంపిక కాగా, ఇందులో భాగంగా ఇండ్లు, ఖాళీ స్థలాలు, భవనాలకు సంబంధించి నిర్వహిస్తున్న సర్వే సందర్భంగా 32 వార్డులను ఏర్పాటు చేయడం జరిగిందని ,356 బ్లాకులు, 43 వ్యవసాయ బ్లాకులు, 313 భవనాల బ్లాకులు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. మొత్తం 25 వేల ఆస్తులను గుర్తించగా, ఇప్పటివరకు 9375 ఆస్తులకు సంబంధించిన సర్వేను పూర్తి చేసి 37% పూర్తి చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. సర్వేలో భాగంగా 6 వార్డుల సర్వే పూర్తి చేయడం జరిగిందని, మరో 6 వార్డుల సర్వే పురోగతిలో ఉందని చెప్పారు. సర్వేకై 5 బృందాలు ఏర్పాటు చేశామని అలాగే 5 లైసెన్స్ సర్వేయర్ల బృందాలను నియమించామని, ఇండ్లు, బహిరంగ స్థలాలు, వ్యవసాయ భూములకు సంబంధించిన మ్యాపింగ్ ఇందులో నిర్వహించేందుకు మొత్తం 14 బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన చెప్పారు. జూలై చివరి నాటికి "నక్ష సర్వేను" మిర్యాలగూడ మున్సిపాలిటీలో పూర్తి చేస్తామని ఆయన వివరించారు. అంతకు ముందు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడుతూ నక్ష సర్వేను వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు.

# గ్యాస్, ఇంధన ధరల పెంపుపై ఐద్వా నిరసన

### కేంద్ర ప్రభుత్వానికి హెచ్చరిక



అక్షరకలం నల్గొండ

పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ నల్గొండ పట్టణంలోని పానగల్లులో 'ఐద్వా' ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ మాట్లాడుతూ.. ఐదు రాష్ట్రాల ఎన్నికలు ముగియగానే అంతర్జాతీయ మార్కెట్ నెపంతో దేశంలో ఇంధన ధరలను పెంచడం హాస్యాస్పదమన్నారు. గతంలో రూ. 460 ఉన్న గ్యాస్ సిలిండర్ ధరను నేడు రూ. 1030కి పెంచి పేదలను గ్యాస్‌కు దూరం చేశారని మండిపడ్డారు. నిత్యావసరాల ధరలు ఆకాశాన్నంటుతుంటే, సామాన్యులపై భారం మోపడం 'మూలిగే నక్కపై తాటిపండు' పడ్డ చందంగా మారిందని విమర్శించారు.?"కేంద్ర ప్రభుత్వం పెంచిన ధరలను బేషరతుగా వెనక్కి తీసుకోకపోతే, ప్రజలను సమీకరించి పార్లమెంట్‌ను సైతం స్తంభింపజేస్తామని హెచ్చరించారు.?ధరల నియంత్రణ కోసం ప్రజలంతా రోడ్లమీదకు వచ్చి పోరాటాలకు సిద్ధం కావాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐద్వా పట్టణ ఉపాధ్యక్షురాలు ఆకిటి లింగమ్మ, కమిటీ సభ్యులు గోగుల బుజ్జమ్మ, గుండగోని సైదమ్మ, మైసమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ షాపును అందుబాటులోకి తేవాలని ఆర్డీవోకు సర్పంచ్, గ్రామస్థుల వినతి



అక్షరకలం బిబినగర్

బీబీనగర్ మండలం గూడూరు గ్రామంలోని (మధిర గూడూరు) ప్రజలకు రేషన్ షాపును అందుబాటులోకి తీసుకురావాలని కోరుతూ సర్పంచ్ బింగి అలివేలు మంగ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మహిళలు, వృద్ధులు కలిసి కలెక్టరేట్‌లో ఆర్డీవోకు సోమవారం వినతిపత్రం అందజేశారు. గత రెండున్నర సంవత్సరాలుగా మధిర గూడూరు నివాసులు రేషన్ కోసం 2 కిలోమీటర్లు వెళ్లాల్సి వస్తోందని, దీనివల్ల వృద్ధులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు పేర్కొన్నారు. రేషన్ షాపును హైవే రోడ్డుకు, మధిర గూడూరుకు దగ్గరగా మార్చాలని డీలర్‌ను కోరినా స్పందన లేకపోవడంతో ఆర్డీవోను ఆశ్రయించినట్లు తెలిపారుఈ సమస్యపై సానుకూలంగా స్పందించిన ఆర్డీవో.. వెంటనే సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో మధిర గూడూరు నివాసులు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు.?ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జానా సత్యనారాయణ, వార్డు సభ్యులు దొనకొండ శ్రీరాములు, బింగి లావణ్య రమేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బీబీనగర్ మండలంలో '22-ఎ' సెక్షన్ వివాదం ---కలెక్టరేట్‌లో వినతిపత్రం

అక్షరకలం బీబీనగర్

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం బ్రాహ్మణపల్లి, ఎర్రబెటి తండాల్లోని సర్వే నెం. 155, 76 లలో ఉన్న సుమారు 169 నివాస గృహాలను సెక్షన్ 22-ఎ కింద నిషేధిత ఆస్తుల జాబితాలో చేర్చడంపై స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 65 ఏళ్ల క్రితం నిర్మించుకున్న ఈ ఇళ్లపై క్రయవిక్రయాలు నిలిచిపోవడంతో.. పిల్లల చదువులు, పెళ్లిళ్లు, ఇతర అత్యవసరాల కోసం బ్యాంకుల నుండి రుణాలు పొందలేక పేద ప్రజలు అయోమయంలో పడ్డారు. ఈ నేపథ్యంలో, సదరు ఇండ్లను నిషేధిత జాబితా (22-ఎ) నుండి తక్షణమే తొలగించాలని, రెగ్యులరైజేషన్ ద్వారా వీరికి పూర్తి యాజమాన్య, క్రయవిక్రయ హక్కులు కల్పించి న్యాయం చేయాలని కోరుతూ బాధితులు కలెక్టరేట్ 'ప్రజావాణి'లో బిఆర్ఎస్ గ్రామ శాఖ నాయకులు బండి మధుసూదన్ గౌడ్ సోమవారం వినతిపత్రం సమర్పించారు.



# 'ప్రజావాణి' సమస్యలు పరిష్కరించే వేదిక కావాలి

## జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్

## హాజరుకాని అధికారులకు షోకాజ్ నోటీసులు

అక్షరకలం దేవరకొండ




డివిజన్ స్థాయిలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించే వేదికగా మారాలని నల్గొండ జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. సోమవారం దేవరకొండ డివిజనల్ కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి కలెక్టర్ స్వయంగా హాజరై, ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా డివిజన్ స్థాయిలో ఇప్పటివరకు వచ్చిన ఫిర్యాదులు, పరిష్కరించినవి, పెండింగ్‌లో ఉన్న అర్జీల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రజావాణికి హాజరైన డివిజన్ స్థాయి అధికారుల హాజరు పట్టికను పరిశీలించారు. విధులకు హాజరుకాని సహాయ ఎక్సైజ్ అధికారి, మత్స్య శాఖ, అటవీ శాఖ, అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ, పౌర సరఫరాల అధికారి, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్,వ్యవసాయ సహాయ సంచాలకులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు (జీఓ నెం. 3, ఏప్రిల్ 30) జిల్లా కేంద్రంలో లాగే డివిజన్ కేంద్రాలైన నల్గొండ, దేవరకొండ, మిర్యాలగూడ, చండూరులలో ప్రతి సోమవారం ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చందంపేట, నేరేడుగొమ్ము లాంటి సుదూర ప్రాంతాల ప్రజలు చిన్న చిన్న సమస్యల కోసం కూడా వ్యయప్రయాసలకోర్చి జిల్లా కేంద్రానికి రావడాన్ని గమనించి, తానే స్వయంగా డివిజన్ స్థాయికి వచ్చి అర్జీలు స్వీకరిస్తున్నట్లు చెప్పారు. ఏ సమస్య అయినా మండల, డివిజన్ స్థాయిలోనే పరిష్కారం కావాలని, అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. ప్రజావాణికి వచ్చే ఫిర్యాదులను వారం రోజుల్లోగా పరిష్కరించాలి. ఒకసారి వచ్చిన ఫిర్యాదుదారుడు మళ్లీ అదే సమస్యతో రాకూడదు. ప్రతి సోమవారం ఉదయం 10:15 గంటలకే డివిజన్ స్థాయి అధికారులు తప్పనిసరిగా ప్రజావాణికి హాజరుకావాలి. తమ పరిధిలో పరిష్కారం కాని సమస్యలు ప్రభుత్వ స్థాయిలో ఉంటే ఆ విషయాన్ని, అలాగే సమస్య పరిష్కారమైతే ఆ సమాచారాన్ని ఫిర్యాదుదారునికి స్పష్టంగా తెలియజేయాలి. దేవరకొండ, కొండమల్లేపల్లి పట్టణాలలోని అన్ని చెరువుల ఎఫ్‌టీఎల్ పరిధిని నిర్ధారించాలని ఇరిగేషన్, రెవెన్యూ అధికారులను; ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ అధికారిని; సబ్‌స్టేషన్ నిర్మాణానికి స్థల వివాదాన్ని పరిష్కరించాలని ట్రాన్స్‌కో అధికారులను ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో భూ సమస్యలు, వృద్ధాప్యంలో పిల్లలు తల్లిదండ్రులను పోషించని కేసులు, వ్యక్తిగత సమస్యలు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు సంబంధించిన పలు అర్జీలను ప్రజలు కలెక్టర్‌కు సమర్పించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఆర్డీవో పి. పద్మప్రియ, డీఎస్పీ శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్, మరియు వివిధ శాఖల డివిజన్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ధాన్యం అమ్మి పది రోజులైనా రాని పైసలు

### -- చిట్యాల రైతుల ఆవేదన

అక్షరకలం చిట్యాల




ఆరుగాలం శ్రమించి, అప్పులు చేసి పండించిన పంటను అమ్ముకున్నా చేతికి పైసలు అందక అన్నదాతలు తీవ్ర ఆందోళనలో కొట్టుమిట్టాడుతున్నారు. గత నెల 29వ తేదీన వరి ధాన్యం లోడింగ్, అన్లోడింగ్ ప్రక్రియ పూర్తయినప్పటికీ ఇప్పటి వరకు ట్రాక్ షీట్ ఆన్‌లైన్ చేయకపోవడంతో వందల మంది రైతులు డబ్బుల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. పీఏసీఎస్ సెంటర్ నిర్వాహకుల నిర్లక్ష్యమే ఇందుకు ప్రధాన కారణమని రైతులు మండిపడుతున్నారు. ధాన్యం అమ్మి పది రోజులు దాటుతున్నా మొబైల్ ఫోన్లకు రావాల్సిన ఓటీపీ కాస్తా రాకపోవడంతో రైతులు తీవ్ర నిరాశలో మునిగిపోయారు. మరోవైపు కొత్త పంట పెట్టుబడులకు సమయం ఆసన్నమవుతుండటంతో ఏం చేయాలో పాలుపోక తలలు పట్టుకుంటున్నారు. వరి కోసిన మిషన్ల వారికి, రవాణా చేసిన ట్రాక్టర్ల యజమానులకు బిల్లులు కట్టాలి. ఎరువుల షాపుల బాకీలు తీర్చాలి. ధాన్యం ఆరబోసిన కూలీలకు, పట్టాలు అద్దెకు ఇచ్చిన వారికి పైసలు ఇవ్వాలి అని . వీరందరికీ సమాధానం చెప్పలేకపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చేతిలో పైసా లేక, బ్యాంక్ అకౌంట్లలో డబ్బులు పడక దిక్కుతోచని స్థితిలో ఉన్నామని వాపోయారు. పంట అమ్ముకున్నాక కూడా డబ్బుల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ, అధికారుల చుట్టూ తిరగాల్సి రావడంపై రైతాంగం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. పెద్దకాపర్తి పీఏసీఎస్ సెంటర్ పరిధిలోని రైతుల సమస్యను ఉన్నతాధికారులు తక్షణమే పరిశీలించాలని, వెంటనే ట్రాక్ షీట్లను ఆన్‌లైన్ చేసి, వారి అకౌంట్లలో డబ్బులు జమ అయ్యేలా చూడాలని అన్నదాతలు డిమాండ్ చేస్తున్నారు.

# గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలి - ఎంపీడీఓ డ్యానీయల్

అక్షరకలం దేవరకొండ

మన గ్రామాన్ని మనమే పరిశుభ్రంగా ఉంచుకోవాలని దేవరకొండ ఎంపీడీఓ డ్యానీయల్, మైనంపల్లి సర్పంచ్ కొర్ర రాంసింగ్ నాయక్ పిలుపునిచ్చారు. సోమవారం దేవరకొండ మండలం మైనంపల్లి గ్రామంలో స్థానిక సర్పంచ్ రాంసింగ్ నాయక్ అధ్యక్షతన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' ప్రత్యేక గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామంలో పారిశుధ్యానికి ప్రజలంతా సహకరించాలని, పరిసరాలను స్వచ్ఛంగా ఉంచుకోవాలని కోరారు. అలాగే వేసవి దృష్ట్యా నీటి వినియోగంపై అప్రమత్తంగా ఉండాలని, నీటిని వృథా చేయకూడదని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచేందుకు చేపట్టిన 'బడిబాట' కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు. ఈ ప్రత్యేక గ్రామ సభలో పంచాయతీ కార్యదర్శి అంబేద్కర్, ఏఈఓ అభిలాష్ యాదవ్, ఎఫ్ఏ అమరేందర్, వార్డు సభ్యులు కిషన్, నాగరాజు, సంతోష వెంకట్, సునీత బద్దు, లక్ష్మీ ప్రశాంత్, పాఠశాల ఉపాధ్యాయులు భాగ్యలక్ష్మి, జగదీష్, ఏఎన్ఎం విద్యావతి, ఎంఎల్హెచ్‌పీ స్వాతి, ఆశా కార్యకర్త ధనమ్మ, వీపీఓ వీరబాబు, అంగన్వాడీ టీచర్లు కమలమ్మ, బుజ్జి, లచ్చి, ఆయా కలమ్మ, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

## ఉదయ సముద్రం సమీపంలో ప్లాస్టిక్ రీసైక్లింగ్ యూనిట్ వద్దు - గోలి సైదులు డిమాండ్



**అక్షరకలం నల్గొండ**

నల్లగొండ మండలం దండంపల్లి గ్రామంలో, ప్రజల తాగునీటి వనరు అయిన ఉదయ సముద్రం చెరువు, జననివాస ప్రాంతానికి సమీపంలో ఏర్పాటు చేస్తున్న ప్లాస్టిక్ రీసైక్లింగ్ యూనిట్‌ను వెంటనే ఎత్తివేయాలని పార్లమెంట్ కంటెస్టెంట్ అభ్యర్థి గోలి సైదులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన సోమవారం ప్రజావాణిలో డిఆర్‌ఓ ఆర్.దశరథ్ కు వినతిపత్రాన్ని అందించారు.? ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ వస్తువులను కట్ చేసినప్పుడు వచ్చే మైక్రో, ప్లాస్టిక్ రేణువులు గాలిలో, ఉదయ సముద్రం నీటిలో కలిసే ప్రమాదం ఉంది. ఈ నీటిని తాగడం వల్ల అవి మానవ శరీరంలోకి చేరి క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులకు దారితీస్తాయని పేర్కొన్నారు. ఇప్పటికే నల్లగొండ జిల్లా ప్రజలు ఫ్లోరిన్ బారిన పడి తీవ్రంగా నష్టపోయారు. ఇప్పుడు కొద్దిపాటి వర్షం పడినా ఈ యూనిట్ లోని వ్యర్థాలు ఉదయ సముద్రం తాగునీటిలో కలిసే అవకాశం ఉంది. ఈ యూనిట్ వల్ల వెలువడే దుర్వాసన, దుమ్ము, శబ్ద కాలుష్యం వల్ల స్థానిక ప్రజల ఆరోగ్యం, పర్యావరణ భద్రత తీవ్ర ఆందోళనలో పడ్డాయని తెలిపారు. సంబంధిత అధికారులు వెంటనే స్థల పరిశీలన జరిపి, ఈ యూనిట్‌కు అనుమతులు ఉన్నాయో లేదో తనిఖీ చేయాలి. ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని, ఈ ప్లాస్టిక్ రీసైక్లింగ్ యూనిట్‌ను జననివాసాలకు, తాగునీటి వనరులకు దూరంగా తరలించాలని గోలి సైదులు అధికారులను కోరారు.

## దేవరకొండలో సీజ్ చేసిన వాహనాల బహిరంగ వేలం

**అక్షరకలం దేవరకొండ:**

వివిధ కేసుల్లో దేవరకొండ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారులు సీజ్ చేసిన వాహనాలకు ఈ నెల 10వ తేదీన (బుధవారం) బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ సీఐ (గ్రాను) ఒక ప్రకటనలో తెలిపారు. నల్గొండ అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ సమక్షంలో దేవరకొండ ఎక్సైజ్ స్టేషన్ ప్రాంగణంలో ఈ వేలం ప్రక్రియ కొనసాగుతుంది.వేలంలో పాల్గొనదలచిన ఆసక్తి గల బిడ్డర్లు జూన్ 10వ తేదీ ఉదయం 10:00 గంటలకు దేవరకొండ ఎక్సైజ్ కార్యాలయంలో తమ పేర్లను నమోదు చేసుకోవాల్సి ఉంటుంది.ద్విచక్ర వాహనాలకు (టూ వీలర్స్): రూ. 10,000/-,నాలుగు చక్రాల వాహనాలకు (ఫోర్ వీలర్స్): రూ. 30,000/- లీగల్ సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించాలి.వేలంలో వాహనాలు దక్కించుకోని వారికి సదరు డిపాజిట్ మొత్తాన్ని అదే రోజున తిరిగి రీఫండ్ (వాపస్) చేయడం జరుగుతుందని అధికారులు స్పష్టం చేశారు. నిబంధనల ప్రకారం వేలం ప్రక్రియ పారదర్శకంగా జరుగుతుందని, వేలానికి సంబంధించిన పూర్తి వివరాలు, వాహనాల జాబితా మరియు షరతుల కొరకు దేవరకొండ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయంలో సంప్రదించాలని అధికారులు కోరారు.

## రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

### ఏఎంసీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య

### ధర్మోజిగూడెంలో లక్ష బస్తాల సామర్థ్యం గల నూతన గోదాం ప్రారంభం

**అక్షరకలం చౌటుప్పల్**

చౌటుప్పల్ మండలం ధర్మోజిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో రైతుల ధాన్యం నిల్వ కోసం సుమారు లక్ష బస్తాల సామర్థ్యం కలిగిన నూతన గోదామును సోమవారం ప్రారంభించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, స్థానిక సర్పంచ్ జువ్వి నర్సింహ్మాతో కలిసి దీనిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉబ్బు వెంకటయ్య మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అన్ని విధాలా అండగా ఉంటుందని, కొనుగోలు కేంద్రాల్లోని చివరి గింజ వరకు వేగంగా సేకరిస్తామని హామీ ఇచ్చారు. రైతులకు నిల్వ ఇబ్బందులు లేకుండా ఈ నూతన గోదామును అందుబాటులోకి తెచ్చినట్లు పేర్కొన్నారు. ఇటీవల చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నికైన కాసర్ల శ్రీనివాస్ రెడ్డిని ధర్మోజిగూడెం సర్పంచ్ జువ్వి నర్సింహ్మా శాలువాతో ఘనంగా సత్కరించారు. తన ఆత్మీయ మిత్రుడు శ్రీనివాస్ రెడ్డి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని సర్పంచ్ ఆకాంక్షించారు. ?ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్య, మండల అధ్యక్షుడు బోయ దేవేందర్, నాయకులు బత్తుల శ్రీహరి, రాచకొండ భార్గవ్, ఐతరాజు లింగస్వామి, ఊదరి స్వామి, అధికారులైన ఏపీఎం యాదయ్య, జీపీవో గాలయ్య తదితరులు పాల్గొన్నారు.





# తెలంగాణ నిర్మాణ రంగం

# ‘కట్టె’ క్కాల్సిందేనా.?

### రూ. 20 వేల కోట్ల బిల్లులు పెండింగ్.. సంక్షోభంలో లక్షలాది కుటుంబాలు.!

### జూన్ 18న ‘చలో హైదరాబాద్’.. ‘బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా’ సమరశంఖం

### పారదర్శక, సీనియారిటీ చెల్లింపులు చేయాలని డిమాండ్

**ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం**

తెలంగాణలో మౌలిక సదుపాయాల కల్పనకు వెన్నెముకగా నిలిచిన నిర్మాణ రంగం ప్రస్తుతం తీవ్ర ఐసీయూలో కొట్టుమిట్టాడుతోంది. డ్రెయినేజీల పనుల నుంచి భారీ డ్యామ్‌ల నిర్మాణం వరకు.. రాష్ట్ర ప్రగతి కోసం రాత్రింబగళు శ్రమించిన కాంట్రాక్టర్లు నేడు రోడ్డున పడే పరిస్థితి వచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా సుమారు రూ. 20,000 కోట్లకు పైగా పెండింగ్ బిల్లులు పేరుకుపోవడంతో, నిర్మాణ రంగాన్నే నమ్ముకున్న లక్షలాది మంది కార్మికులు, ఇంజినీర్లు, సరఫరాదారుల కుటుంబాలు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయాయి. ఈ నేపథ్యంలో, కాంట్రాక్టర్ల హక్కుల పరిరక్షణే ధ్యేయంగా.. దేశంలోనే అత్యంత పురాతన, ప్రతిష్టాత్మక సంస్థ అయిన ‘బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా’ ( బిఏఐ ) జూన్ 18న ప్రతిష్టాత్మక “చలో హైదరాబాద్” కార్యక్రమానికి పిలుపునిచ్చింది. నల్గొండ జిల్లా కేంద్రంలోని ఓ హోటల్లో జరిగిన భారీ సన్నాహక






సమావేశంలో సంస్థ జాతీయ, రాష్ట్ర స్థాయి ప్రతినిధులు పాల్గొని, ప్రభుత్వానికి తమ గోడును వినిపించారు.

**ముందు వచ్చిన బిల్లుకే.. ముందు చెల్లింపు...**

సన్నాహక సమావేశంలో ఆల్ ఇండియా పాస్ట్ ప్రెసిడెంట్ ఎస్.ఎన్. రెడ్డి, పాస్ట్ నేషనల్ వైస్ ప్రెసిడెంట్ డి.వి.ఎన్. రెడ్డి, రాష్ట్ర వైస్ చైర్మన్ సి. హెచ్. శ్రీనివాసరావు, రాష్ట్ర ట్రెజరర్ జి. సంతోష్ రెడ్డి, నల్గొండ సెంటర్ చైర్మన్ వి. శ్రీనివాస్ రెడ్డి, ప్రథమ చైర్మన్ ఎస్. కృష్ణారావులు మాట్లాడుతూ ప్రభుత్వం ముందు పలు డిమాండ్లను ఉంచారు. బిల్లుల చెల్లింపుల్లో ఎలాంటి సిఫార్సులు, రాజకీయ ప్రలోభాలు, వివక్ష ఉండకూడదు. క్రమ సంఖ్య (సీనియారిటీ) ఆధారంగానే “ఫస్ట్ ఇన్ – ఫస్ట్ అవుట్” పద్ధతిలో నిధులు విడుదల చేయాలని కోరారు. ప్రభుత్వ ఆర్థిక ఇబ్బందులను మేం అర్థం చేసుకుంటాం. ప్రస్తుతం బడ్జెట్ లేని, ప్రాధాన్యత లేని పనులను తాత్కాలికంగా నిలిపివేయండి లేదా రద్దు చేయండి. రద్దు చేసిన పనులకు సంబంధించిన కాంట్రాక్టర్ల డిపాజిట్లు, సెక్యూరిటీ డిపాజిట్లను వెంటనే విడుదల చేసి వారిని ఆర్థికంగా ఆదుకోండని వేడుకుంటున్నారు. మేము ప్రభుత్వానికి వ్యతిరేకం కాదు. తెలంగాణ పునర్నిర్మాణంలో మేమూ భాగస్వాములం. రోడ్లు, సాగునీరు, తాగునీటి ప్రాజెక్టులతో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపింది కాంట్రాక్టర్లే. కానీ నేడు బిల్లుల చెల్లింపుల్లో జాప్యం కారణంగా మాపై ఆధారపడిన లక్షలాది మంది కూలీలు, సరఫరాదారుల ఇళ్లలో పొయ్యి వెలగడం లేదు. ఇది కేవలం కాంట్రాక్టర్ల సమస్య కాదు.. లక్షలాది కుటుంబాల మనుగడకు సంబంధించిన ప్రశ్న అని ఆవేదన వ్యక్తం చేశారు.

**చలో హైదరాబాద్’కు తరలిరండి..**

పెండింగ్ బిల్లులను పారదర్శకంగా విడుదల చేసి నిర్మాణ రంగాన్ని, తద్వారా తెలంగాణ ప్రగతిని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని బిఏఐ పిలుపునిచ్చింది. జూన్ 18న హైదరాబాద్‌లో జరిగే మహా ప్రదర్శనను విజయవంతం చేయడానికి రాష్ట్రంలోని కాంట్రాక్టర్లు, బిల్డర్లు, నిర్మాణ రంగ ప్రతినిధులు భారీ సంఖ్యలో కదలిరావాలని జిల్లా నేతలు కోరారు.

## అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యం.... రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి :**

ప్రతి అర్హులైన పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.సోమవారం కూసుమంచి మండలంలోని రాజుపేట, గట్టు సింగారం గ్రామాల్లో పూర్తి చేసుకున్న ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమాల్లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి పాల్గొన్నారు.ఈ



సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా అర్హులైన పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేస్తోందన్నారు. కేవలం ఇళ్ల మంజూరుతోనే బాధ్యత ముగిసిపోయిందని భావించకుండా నిర్మాణ పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రతి సోమవారం బిల్లులు విడుదల చేస్తున్నామని తెలిపారు.రాజుపేట గ్రామంలో వన్నాపురం సుభద్ర, దాసరి భద్రయ్య, కోట వీరారెడ్డి, సంద్ర ఎల్లమ్మ, గట్టు సింగారం గ్రామంలో గుంటి దుర్గా, గుడిపల్లి వెంకట నరసమ్మ, దివ్వల రమేష్, గుడిపల్లి జ్యోతి నిర్మించుకున్న ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.రాజుపేట గ్రామంలో మంజూరైన గృహాల్లో నాలుగు పూర్తయ్యాయని, మిగిలినవి నిర్మాణ దశలో ఉన్నాయని, గట్టు సింగారం గ్రామంలో 19 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయగా, ఇప్పటికే 10 ఇళ్లు పూర్తై గృహ ప్రవేశాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు.ప్రతి పేద కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించాలనే సంకల్పంతో ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమాన్ని అమలు చేస్తోందని తెలిపారు.ఈ లక్ష్యంతోనే రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కార్యక్రమాన్ని కూడా ప్రారంభించామని వెల్లడించారు.అర్హులైన చివరి లబ్ధిదారుడికి కూడా ఇందిరమ్మ ఇల్లు అందే వరకు దశల వారీగా ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఇల్లు లేని పేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు.నూతనంగా ఇళ్లు నిర్మించుకుని గృహప్రవేశం చేసిన కుటుంబాలకు మంత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్త ఇంట్లో సుఖ సంతోషాలతో, ఆత్మగౌరవంతో జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ శ్రీనివాస్, సంబంధిత జిల్లా అధికారులు, ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ సైదులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి గిరిజనులకు సంక్షేమ పథకాలు అందాలి... ఐటిడిఎ,పిఓ,బి.రాహుల్,

**అక్షర కలం / భద్రాచలం**

గిరిజన దర్బార్ లో స్వయం ఉపాధి ద్వారాజీవనోపాధిపెంపొందించుకోవడానికిమాత్రమేగిరిజనులు దరఖాస్తులుచేసుకోవాలని,ప్రభుత్వఉద్యోగాలకొరకుదరఖాస్తులు స్వీకరించబడవని,దరఖాస్తులుచేసేఅర్జీదారులువారికి సంబంధించిన పూర్తి డాటా జిరాక్స్ ప్రతులుదరఖాస్తుతోజతచేసిసమర్పించాలని ఐటీడీఏసహాయప్రాజెక్టు అధికారిజ



నరల్.డేవిడ్.రాజ్,అన్నారు.సోమ వారం నాడు ఐ టి డి ఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్లో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిబి.రాహుల్,అధికారికపనులపై వెళ్లి అందుబాటులో లేనందున సంబంధితయూనిట్ఆఎ్ సర్లసమక్షంలో వివిధమారుమూలప్రాంతఆదివాసి గిరిజన గ్రామాల ను ఒడి వచ్చిన గిరిజనుల నుండి ఆయన అర్జీలు స్వీకరించి,తనపరిధిలోఉన్నవివెంటనేపరిష్కరించి,మిగతావాటిని సంబంధితఅధికారులకుపంపుతూఅర్హులైన ప్రతి గిరిజనులకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందేవిధంగాప్రత్యేకశ్రద్ధతీసుకోవాలని ఆయన ఆదేశించారు.ఎక్కువ శాతం అర్జీలు పోడు భూముల సమస్యలు,పోడుపట్టాలలో పేర్లు మార్పుకొరకు,వ్యక్తిగతసమస్యలు,ట్రైకర్.రుణాలు,పట్టా భూములకు విద్యుత్ సౌకర్యం కల్పించుట కొరకు,ఇందిరా గిరి జల వికాసము పథకముద్వారాబోర్లువేయించుటకొరకు,జీవనోపాధిపెంపొందించుకోవడానికివ్యక్తిగతరుణాలుఇప్పించుటకొరకు,గురుకులాలలోఇంటర్మీడియట్ మరియు ఐదవ తరగతి వరకు సీట్లు ఇప్పించుట కొరకునూతనంగా ఇసుక,మత్స్య సొసైటీలు ఏర్పాటు కొరకు,మరియుఇతరఆర్థికప్రయోజనాలకొరకు,దీర్ఘకాలికవ్యాధులకువైద్యంచేయించుటకొరకు,మరియుకిరాణాషాపులు,ఏఎన్ఎంపోస్టులకొరకు,గిరిజనులుఅర్జీలుపెట్టుకున్నారనిఆయనఅన్నారు.గిరిజన దర్బార్ లో గిరిజనులు సమర్పించిన దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా ప్రత్యేకమైన రిజిస్టర్లోనమోదు చేసి,అర్హులైన ప్రతి గిరిజనులకు విడతల వారీగా ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టేసంక్షేమపథకాలుఅందించడానికిచర్యలుచేపడుతున్నట్లుఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ డి సి ఆనంద్ కుమార్,ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్,ఏవో సున్నం. రాంబాబు,ఏ పీ ఓ పవర్ వేణు, ఎఫ్ డి సి ఉదయ్ కుమార్,పి వి టి జి అధికారి గన్యా,డి టి ఎల్ టి ఆర్.మనిధర్, జెడిఎం.హరికృష్ణ,మేనేజర్ ఏ చందు,కార్తీక్,విజయ్,తదితరులు పాల్గొన్నారు.

## సమాజ శ్రేయస్సుకు సహకరించడం గర్వకారణం.

### విశ్రాంత ఉపాధ్యాయుడిని ప్రశంసించిన జిల్లా కలెక్టర్

### పీఎం రిలీఫ్ ఫండ్ కు రూ.2 లక్షల డీడీ అందజేసిన కాంతారెడ్డి.

**జోగులాంబ గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి**

నిస్వార్థంగా సమాజ శ్రేయస్సు కోసం కృషి చేసే విశ్రాంత ఉపాధ్యాయుడు కాంతారెడ్డి లాంటి వ్యక్తులు ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తారని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.వడ్డేపల్లి మండలం కోయిలదిన్నె గ్రామానికి చెందిన రైతు, విశ్రాంత ఉపాధ్యాయుడు గోరంట్ల కాంతారెడ్డి సోమవారం ఐడిఓసి లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ కు పీఎం రిలీఫ్ ఫండ్ కు రూ.2 లక్షల విలువైన డీడీ ను అందజేశారు. ఈయన గతంలోనూ సీఎం, పీఎం రిలీఫ్ ఫండ్ తో పాటు పలు ప్రభుత్వ సంస్థలకు తన సహకారాన్ని అందించారు. కాంతారెడ్డి తన ఉపాధ్యాయ పదవి విరమణ అనంతరం కూడా ఎలాంటి ప్రతిఫలాన్ని ఆశించకుండా జమ్మిచేడు, ఇర్కిచేడ్, కొండపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలలో గణితమును బోధించడం జరిగింది. ప్రస్తుతం వ్యవసాయం చేస్తూనే ఎర్రవల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు తెలుగు సబ్జెక్టును బోధిస్తున్నారు. కాంతారెడ్డి లాంటి గొప్ప వ్యక్తిత్వం ఉన్న వ్యక్తులు సమాజానికి ఎంతో అవసరమని, ఎందరికో ఆయన స్ఫూర్తిగా నిలుస్తారని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.



## ఉన్నత ప్రమాణాలతో, వినూత్న ప్రణాళికలతో మీ ముందుకు వస్తున్నాం

ఐరా ది వరల్డ్ స్కూల్ ఘనంగా ప్రారంభం



సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..

ఉన్నత ప్రమాణాలతో,వినూత్న ఆలోచనలు,ప్రణాళికలతో స్కూల్ ప్రారంభిస్తున్నామని అన్ని స్కూళ్లకు భిన్నంగా ఆలోచించి విద్యార్థులకు వినూత్న రీతిలో పాఠ్యాంశాలతో పాటు స్కిల్ డెవలప్మెంట్,రోబోటిక్స్,ఏఐ, క్రీడా పరమైన అంశాలలో విద్యార్థులను తీర్చిదిద్దే విధంగా సమర్థవంతమైన, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో ఈ సంవత్సరం మీ ముందుకు వస్తున్నామని ఐరా ది వరల్డ్ స్కూల్ డైరెక్టర్స్ కరుణ,శిరీష తెలిపారు. కొండాపూర్ మండలం సంగారెడ్డికి సమీపంలో మల్కాపూర్ కమాన్ లోపల నేషనల్ హైవే కి దగ్గరలో అన్ని హంగులతో రూపుదిద్దుకున్న మా స్కూల్ ని అందరూ ఆదరించాలని కోరారు. ఆదివారం స్కూల్లో పూజా కార్యక్రమాలు నిర్వహించి స్కూల్ ని ఘనంగా ప్రారంభించారు.నర్సరీ నుండి 5వ తరగతి వరకు స్టేట్ సిలబస్,అలాగే 6,7 తరగతులకు సీబీఎస్సీ కరిక్యులం క్లాసులు నిర్వహిస్తున్నామని తెలిపారు.విశాలమైన తరగతి గదులు ప్రశాంతమైన వాతావరణంలో విద్యార్థులు చదువుకునేలా స్కూల్ భవనాన్ని రూపొందించామని చదువుతోపాటు సువిశాల క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేశామని,మానసిక ఉల్లాసానికి క్రీడలు కూడా ముఖ్యమని వారు తెలిపారు. సంగారెడ్డి తో పాటు పరిసర ప్రాంతాలకు బస్సు సౌకర్యం కలదని తెలిపారు. కావున ఈ సంవత్సరం ప్రారంభిస్తున్న మా స్కూల్ ని ఆదరించాలని విద్యార్థుల తల్లిదండ్రులను వారు కోరారు. ఈ కార్యక్రమంలో మల్కాపూర్ గ్రామ సర్పంచ్ అనిల్ కుమార్ ఉప సర్పంచ్ ప్రవీణ్ కుమార్, కొండాపూర్ ఎంఈఓ దశరథ్, స్కూల్ సిబ్బంది స్నేహితులు బంధుమిత్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పోక్సో నిందితుడికి 20 ఏళ్ల జైలు

బాధితురాలికి రూ.5 లక్షల పరిహారం.. కఠిన తీర్పు

మహబూబ్‌నగర్, జూన్ 8. అక్షర కలం :

నవాబుపేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన పోక్సో కేసులో నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధిస్తూ ప్రత్యేక పోక్సో కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. బాలానగర్ మండలం మోతీఘన్‌పూర్ గ్రామానికి చెందిన పస్పుల నందు (29)పై విచారణ పూర్తి చేసిన మహబూబ్‌నగర్ ప్రత్యేక పోక్సో, అత్యాచార కేసుల విచారణ న్యాయస్థానం అతడిని దోషిగా నిర్ధారించింది. నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.20 వేల జరిమానా విధించిన కోర్టు, బాధితురాలికి రూ.5 లక్షల బాధిత పరిహారం చెల్లించాలని ఆదేశించింది. ఈ మేరకు న్యాయమూర్తి తమన్ రాజరాజేశ్వరి తీర్పు వెలువరించారు. కేసు దర్యాప్తులో పటిష్టమైన సాక్ష్యాధారాలను సేకరించి న్యాయస్థానంలో సమర్థంగా వాదనలు వినిపించడంతో నిందితుడికి శిక్ష పడిందని పోలీసులు తెలిపారు. ఈ కేసులో ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం.జాన్, రూరల్ సీఐ గాంధీనాయక్, అప్పటి నవాబుపేట్ ఎస్ఐ విక్రమ్, కోర్టు లైజన్ అధికారులు బాలకృష్ణ, కృష్ణయ్య, శంకర్, రహీం, సీడీఓ విజయ్‌కుమార్‌ల సేవలను జిల్లా ఎస్పీ డి. జానకి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మహిళలు, చిన్నారులపై జరిగే నేరాల విషయంలో జిల్లా పోలీస్‌శాఖ రాజీపడదని స్పష్టం చేశారు. పోక్సో చట్టం కింద నేరాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తూ, బాధితులకు న్యాయం జరిగేలా ప్రతి కేసును శాస్త్రీయ ఆధారాలతో దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.




## సామాన్యుడిపై పెనుబారం

ఏకంగా 29 రూపాయలు పెరిగిన వంట గ్యాస్

మూడు నెలల్లో రెండోసారి పెరిగిన సిలిండర్ ధర

అక్షర కలం సిద్దిపేట జూన్ 08:

సిద్దిపేట జిల్లాలో మధ్య తరగతి కుటుంబ బడ్జెట్ ఇప్పటికే అస్తవ్యస్తం కాగా నిత్యవసర ధరలో పెరుగుదల, ఇప్పటికే సతమతమవుతున్న సామాన్య ప్రజలపై ప్రభుత్వ రంగ సంస్థలు మరో భారీ భారాన్ని మోపాయి. గ్యాస్ కష్టాలను ఆసరాగా చేసుకుని పక్కదారి పట్టిస్తూ అక్రమంగా అధిక రేట్లకు విక్రయిస్తున్న సిద్దిపేట గ్యాస్ ఏజెన్సీలు మార్కెట్లో నెలకొన్న పరిస్థితులు సంక్షోభం కారణంగా దీర్ఘంగా గృహ వినియోగ సిలిండర్ ధరలను పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. ఆదివారం మాత్రమే నుంచే ఈ పెరిగిన ధరలు అమల్లోకి వచ్చాయి. తాజా నిర్ణయంతో గృహ అవసరాలకు ఉపయోగించే 14.2కేజీ ల డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ ధరపై 29 రూపాయలు మేర పెరిగింది. కేవలం 3 నెలల వ్యవధిలో వంట గ్యాస్ ధర పెరగడం ఇది రెండోసారి కావడం గమనార్హం.

### మధ్యతరగతి వంట గదిలో మంట

తాజా పెంపుతో సిద్దిపేటలో డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ ధర 994 మార్కును దాటింది. రవాణా ఖర్చులు స్థానిక పనులు తోడైతే వినియోగదారుడు చేతికి వచ్చేసరికి ఇదర 1000 రూపాయలకు చేరువ కానుంది. ఒకవైపు ఎండ తీవ్రత మరోవైపు స్కూల్లో రీఓపెనింగ్ ఖర్చులతో సగటు మధ్యతరగతి కుటుంబ బడ్జెట్ ఇప్పటికే అస్తవ్యస్తం కాగా ఇప్పుడు వంట గ్యాస్ ధర కూడా పెరగడం సామాన్యుడిపై పెనుబారంగా మారిందన్నారు. సిద్దిపేట సామాన్య ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.



# ప్రజావాణి ఫిర్యాదులకు వెంటనే పరిష్కారం

## బాధితులకు న్యాయం చేయడమే పోలీసు శాఖ ధ్యేయం: ఎస్పీ జానకి

మహబూబ్‌నగర్, జూన్ 8. అక్షర కలం

: ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి ఫిర్యాదుపై సత్వర చర్యలు తీసుకుని బాధితులకు న్యాయం చేయాలని జిల్లా పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ డి. జానకి ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఎస్పీ ప్రజల నుంచి నేరుగా వినతిపత్రాలు స్వీకరించి వారి సమస్యలను తెలుసుకున్నారు. కుటుంబ కలహాలు, భూ వివాదాలు, ఆర్థిక మోసాలు, సైబర్ నేరాలు, మహిళల భద్రత తదితర అంశాలపై వచ్చిన ఫిర్యాదులను శ్రద్ధగా విన్న ఆమె, సంబంధిత అధికారులతో మాట్లాడి చట్టపరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజల సమస్యలను వినడమే కాకుండా వాటికి పరిష్కారం చూపడం కూడా పోలీసు శాఖ బాధ్యత అని తెలిపారు. ప్రజావాణిలో అందిన ప్రతి ఫిర్యాదును నిష్పక్షపాతంగా పరిశీలించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. మహిళలు, వృద్ధులు, సైబర్ మోసాల బాధితుల ఫిర్యాదులను ప్రత్యేక ప్రాధాన్యతతో పరిగణించాలని అధికారులకు సూచించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజలతో మర్యాదగా వ్యవహరిస్తూ, బాధితుల పట్ల సానుభూతితో స్పందించాలని పోలీసు సిబ్బందికి సూచించారు. పోలీసు శాఖపై ప్రజల విశ్వాసం మరింత పెరిగేలా ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని ఎస్పీ పేర్కొన్నారు.



# జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ విద్యాసంస్థల్లో రాయితీ కల్పించాలి

## టియూడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షులు చీటి శ్రీనివాసరావు

జగిత్యాల జూన్ 8 (అక్షర కలం)



జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ విద్యాసంస్థల్లో 50% రాయితీ కల్పించాలని కోరుతూ జగిత్యాల జిల్లా జర్నలిస్టు యూనియన్ (ఐజేయు) పక్షాన సోమవారం ప్రజావాణిలో జిల్లా అదనపు కలెక్టర్ రాజా గౌడ్ కు వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన అదనపు కలెక్టర్ జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం రాయితీ ఇవ్వాలని జిల్లాలోని ప్రైవేటు విద్యాసంస్థలను ఆదేశించాలని డిఈవో రాముకు సూచించారు. సమస్య తెలుపగానే తక్షణం స్పందించిన అదనపు కలెక్టర్ కు జర్నలిస్టులు యూనియన్ పక్షాన ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చీటీ శ్రీనివాసరావు, బెజ్జంకి సంపూర్ణ చారి లు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులు చాలీచాలని వేతనాలతో కాలం గడుపుతున్నారన్నారు. జర్నలిస్టు వృత్తినే సామాజిక సేవగా భావిస్తూ పనిచేస్తున్న చాలామంది జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థల్లో నాణ్యమైన విద్యను అందించే స్తోమత లేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో రాయితీ కల్పించడానికి ప్రైవేట్ విద్యా సంస్థలు కూడా సహకరించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో టియూడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షులు చీటి శ్రీనివాస్ రావు, ప్రధాన కార్యదర్శి బెజ్జంకి సంపూర్ణ చారి,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగుల గోపాల్ చారి, కోశాధికారి సిరిసిల్ల వేణు గోపాల్, ఉపాధ్యక్షులు గడ్డల హరికృష్ణ, హైదర్ అలీ,సహాయ కార్యదర్శి గుర్రం చంద్ర శేఖర్, చింత నరేష్, సభ్యులు రాజిరెడ్డి, గాండ్ల వేణు, మనోజ్, జగిత్యాల టౌన్ ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు శనిగారపు శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి నారాయణరెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ అలిశెట్టి మదన్ మోహన్, లక్ష్మారెడ్డి, బుర్ర సత్య నారాయణ గౌడ్, క్రాంతి, పాల్గొన్నారు.

## గజ్వేల్ ఏబీవీపీ నగర కార్యదర్శిగా మరోసారి వల్లకాటి గురు ఎన్నిక



అక్షర కలం సిద్దిపేట జూన్ 08:

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ గజ్వేల్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక శ్రీ సరస్వతి శిశు మందిర్ స్కూల్ లో ముఖ్య కార్యకర్తల సమావేశం అనంతరం నూతన నగర కమిటీని ప్రకటించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏబీవీపీ స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ ఉ మెదక్ విభాగ్ (ఉమ్మడి జిల్లా) కన్వీనర్ సావుల ఆదిత్య పాల్గొని గత 77 ఏళ్లగా ఏబీవీపీదేశసేవలో బాగంగా జాతీయ పునర్నిర్మాణం లక్ష్యంగా సమాజ సేవ చేస్తున్న విషయాన్ని గుర్తుచేస్తూ కార్యకర్తలను ఉద్దేశించి మనమంతా జాతీయ భావాలతో దేశానికి సేవ చేస్తూ విద్యారంగ సమస్యలను పరిష్కరించుటకై కృషి చేయాలని దిశా నిర్దేశం చేసిన అనంతరం నూతన నగర కమిటీని ప్రకటించడం జరిగింది.అందులో భాగంగా గజ్వేల్ నగర కార్యదర్శిగా మరోసారి వల్లకాటి గురు, నగర ఉపాధ్యక్షులుగా దావల్, అభిచరణ్,సంయుక్త కార్యదర్శిగా ఆర్యన్,సాయిచరణ్, సుజిత్, మహిళ కన్వీనర్ గా అఖిల, ఎస్ ఎఫ్ డి కన్వీనర్ గా యశ్వంత్, ఎస్ ఎఫ్ డి కో కన్వీనర్ గా చంటి, ఎస్ ఎఫ్ ఎస్ కన్వీనర్ గా భరత్, కో కన్వీనర్ గా రెహాన్, ఖేల్ కన్వీనర్ గా భాను, కో కన్వీనర్ గా శ్రీకాంత్, సోషల్ మీడియా కన్వీనర్ గా కౌశిక్ ని ప్రకటించారు.ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దేవులపల్లి మహేందర్ విద్యార్థులు పాల్గొన్నారు.

## బీబీనగర్‌లో 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' గ్రామ సభ

అక్షరకలం బిబినగర్

స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' ప్రత్యేక గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు తహసిల్దార్, ఎంపిడిఓ, ఎంఈఓ, పిఆర్ ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలు, ఏఈఓ, విద్యుత్ శాఖ ఎల్ఐ, పోలీస్ అధికారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా త్రాగునీరు, పారిశుద్ధ్యం, అంటువ్యాధుల నివారణ, పంటల మార్పిడి, వర్షపు నీటి సంరక్షణ, ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, ఉపాధి హామీ పనులు, దొంగతనాల నివారణ మరియు డ్రగ్స్ నియంత్రణపై ప్రజలకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా ప్రతి ఇంట్లో తడి, పొడి, శానిటరీ, ప్రత్యేక జాగ్రత్త చెత్త కోసం నాలుగు చెత్త బుట్టలను నిర్వహించాలని సూచించారు. ?సభలో ఉప సర్పంచ్ గోలి నర్సింహ రెడ్డి, వార్డు సభ్యులు, మహిళా సంఘాల ప్రతినిధులు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## వార్డ్ సభలో స్థానిక ఎమ్మెల్యే ఫోటో పెట్టకుండా ప్రోటోకాల్ పాటించకపోవడం దుర్మార్గమైన చర్య

అక్షర కలం సిద్దిపేట జూన్ 08:

ఈరోజు 37వ వార్డులో జరిగినటువంటి వార్డు సభలో స్థానిక ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ఫోటో పెట్టకుండా ప్రోటోకాల్ పాటించకపోవడం దుర్మార్గం.99 రోజుల ప్రగతి ప్రణాళిక లో భాగంగా ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలు, 420 హామీల ఎప్పుడు అమలు చేస్తారని ప్రశ్నించడం జరిగింది.ఈరోజు 37వ వార్డులో జరిగిన వార్డు సభలో పోనమల్ల సువర్ణ లక్ష్మి – రాములు, పట్టణ కార్యదర్శి బత్తుల శ్రీనివాస్, వార్డు మాజీ అధ్యక్షులు జక్కుల రాజు, పేర్క నాగరాజు, నరేష్ లతో కలిసి వార్డు సభలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు లేని పాలన ప్రజా పాలన, కేవలం 37వ వార్డు సభలో కాలి కుర్చీలు మాత్రమే ఉన్నాయి, ప్రజలు లేకుండానే ప్రజా పాలన సభలు నిర్వహిస్తున్నారు, ఈ 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక వార్డు సభలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో స్థానిక ఎమ్మెల్యే శ్రీ తన్నీరు హరీష్ రావు ఫోటో పెట్టకుండా ప్రోటోకాల్ పాటించకపోవడం దుర్మార్గం, ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా వార్డు సభలు ఏర్పాటు చేయడం విడ్డూరంగా




ఉంది.ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం తన వైఖరిని మార్చుకొని ప్రజలు మెచ్చే పాలన కొనసాగించాలని,కాంగ్రెస్ ప్రభుత్వ వ్యతిరేక విధానాల వలన ఎవరికి ఉపయోగం లేదని 6 గ్యారంటీలు కూడా ఎవరికి రాలేదని, పూర్తిస్థాయిలో ఇందిరమ్మ ఇండ్లు పైసలు మంజూరు కావడం లేదని, మహిళలకు ఇస్తానన్న 2500 ఇవ్వడం లేదని, కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం ఉసే లేదని, 500 లకు గ్యాస్ సిలిండర్, అవ్వ తాతలకు, వితంతువులకు 2000 పెన్షన్ 4000 చేస్తామని, వికలాంగులకు 6000 పింఛన్ ఇస్తామని, బీడీ కార్మికులకు జీవిత బీమా తో పాటు ఈఎస్ఐ పరిధికి తీసుకెళ్తామన్నారు.ఉద్యమాకారులకు 250 చ,గ ల ఇంటి స్థలం ఇస్తామని,యువ వికాసం కింద విద్యార్థుల కోసం ఐదు లక్షల విద్యా భరోసా కార్డు అని, విద్యాజ్యోతుల పథకం కింద మా ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు టెన్త్ పాస్ అయితే 10000, ఇంటర్ పాస్ అయితే 15000, డిగ్రీ పాస్ అయితే 25000, పీజీ పాస్ అయితే లక్ష రూపాయలు ఇస్తామన్నారు, రెండున్నర సంవత్సరాలు గడుస్తున్న మా 37వ వార్డులో ఏ ఒక్క విద్యార్థికి ఒక్క రూపాయి కూడా రాలేదు. అంబేద్కర్ అభయహస్తం కింద మా ఎస్సీ ఎస్టీల కుటుంబాలకు 12 లక్షలఆర్థికసాయంఅందిస్తామన్నారు.ప్రతి బడ్జెట్లో సరిపడా నిధులు కేటాయిస్తామని గత రెండు బడ్జెట్లలో ఈ ఉసే లేదనీ,10 లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా అన్నారు రెండున్నర సంవత్సరాలలో ఏ ఒక్కరికి కూడా అమలు కాలేదు, ఇక ఇందిరమ్మ ఇండ్ల విషయానికి వస్తే మా 37వ వార్డులో స్థలం లేని నిరుపేదలు చాలామంది ఉన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ స్ పార్టీ నాయకులు గుజ్జరి నర్సింలు, పేర్క మధు, బత్తుల ఆకాష్, సాయి, తమ్మడి రాజు, నరేష్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955